PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

జమీన్‌రైతు

సంపుటి:75 సంచిక:54 31.12.2004 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00

CAR ZONE



మీ కార్లకు A to Z ఎక్సెస్సరీ ఫిట్టింగ్స్‌తో పాటు Sun Control Film మరియు ఆడియో సిస్టమ్స్, సెంట్రల్ లాకింగ్, Power Windows, Company Seat Covers సరసమైన ధరలకే లభించును.

మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

Current Office Centre, Opp: Andhra Bank, Dargamitta, Nellore. Ph: 5529991, Cell: 94406 91303

నీళ్లను చూసి చేప బెదిరినట్లు సముద్రాన్ని చూసి భయపడ్తున్న మత్స్యకారులు

నెల్లూరును వణికిస్తున్న సునామీ!

సునామి ఉపద్రవం తాకిడికి నెల్లూరు జిల్లా కూడా కొంత వరకు తల్లడిల్లింది. ప్రచారం జరిగినంత ప్రమాదం ఏదీ లేదు కానీ - స్వల్పంగా జన నష్టం, తీర ప్రాంత మత్స్యకారులకు జీవన నష్టం సంభవించింది. నెల్లూరు జిల్లా కోస్తా ప్రాంతమే అయినప్పటికీ - సముద్ర మట్టం కంటే ఆరేడు మీటర్ల ఎత్తున వుంటుంది భూమి. పైపెచ్చు తీరం పొడవునా పటిష్టమైన, సహజ సిద్ధమైన చెలియలి కట్ట వుంది. అందు వల్ల సముద్రుడు ఎంత ఉగ్రరూపం ధరించినా ఆ కట్ట దాటి రాలేడు. 1977 ఉప్పెన ధాటికి మచిలీపట్నం తీరం, దివిసీమ దీవులు అంత నష్ట పోయినా నెల్లూరు తప్పించుకోవడానికి కారణమదే. జిల్లా మొత్తం మీద ఒక్క చెన్నారాయుని పాళెం ప్రాంతంలో మాత్రమే నేలమట్టం కొంత తక్కువగా వుంటుంది. కాబట్టే 1977తో పాటు, 1979 ఉప్పెనకు కూడా ఆ గ్రామం ముంపుకు గురైంది. ఉప్పెన అలలు 10 మీటర్ల స్థాయిలో వస్తే తప్ప నెల్లూరును ఏమీ చేయలేవు. అయితే ఈ ఉపద్రవం అనుకోకుండా, అకస్మాత్తుగా, కన్ను మూసి తెరిచే లోపల వచ్చి పడింది కాబట్టి - సముద్రానికి, చెలియలి కట్టకు మధ్యలో, బీచ్ వద్ద నిలబెట్టి వుంచిన పడవలు, వలలు నాశనమయ్యాయి. కండలేరు, పెన్న ముఖ ద్వారాలలో; గంగపట్నం పల్లిపాళెం దగ్గర ఉప్పుటేరులో ఆ సమయంలో వుండిన వారు మాత్రం జల సమాధి చెందారు. మైపాడులో కొంతమేర కట్ట కోతపెట్టి, సముద్రం నీళ్లు బకింగ్‌హాం కాలువలోకి ప్రవేశించాయి. తూపిలిపాళెం ప్రాంతంలో కూడా పడవలు దెబ్బతిన్నాయి. జిల్లా మొత్తం మీద 20 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో అధిక భాగం

జన నష్టం కంటే జీవన కష్టమే ఎక్కువ!

(10 మంది) గంగపట్నం పల్లెపాళెం వాసులే. ఉప్పుటేరులో దొరికే నత్తగుల్ల కోసం నీళ్లలో దిగి వుండిన వారు, సముద్రం నుంచి వెయ్యి పడగల విషనాగు వలె వచ్చి పడుతున్న పోటెత్తిన అల ప్రమాదాన్ని గమనించక పోవడం వల్లనే ఈ ఘోరం జరిగింది. వారు ఏ మాత్రం మెలకువగా వుండి; ఆ అల ధాటిని అర్థం చేసుకుని, కొంత దూరం పరుగెత్తి వుంటే ఈ చావులు తప్పి వుండేవి. కానీ ఆ సమయంలో వారికా ఆలోచన రాలేదు. పౌర్ణమి కాబట్టి అలల ఉధృతి ఎక్కువగా వుంది అనే భావనతో, తమ పని తాము చేసుకుంటూ వుండిపోయారు. జల సమాధి తప్పించుకోలేక పోయారు.

ఆ సమయంలో జిల్లా మత్స్యకారులు దాదాపు వెయ్యి మందికి పైగా సముద్రంలో పడవల మీద వేటకు వెళ్లి వుండినారు. అయితే వారెవరికీ ప్రమాదం జరగలేదు. అలల ఉధృతి ఒడ్డుకు నాలుగైదు కిలోమీటర్ల వరకు మాత్రమే వుంటుంది తప్ప - లోతట్టులో నీళ్లు నిశ్చలంగా వుంటాయి. సునామి వల్ల సముద్రం పొంగినప్పటికీ - నీళ్లు ఎత్తుకు పెరగడం తప్ప, అలజడి లేకపోవడంతో ఆ పడవల మీద వున్న వారు క్షేమంగా బయట పడ్డారు. అయితే వారు ఒడ్డుకు రావడానికి మాత్రం ఒకటిన్నర రోజు వ్యవధి పట్టింది. తీరంలో అలల అలజడి తగ్గే వరకు సముద్రంలోనే వుండిపోవలసి వచ్చింది. అంత వరకు వారి నుంచి ఎటువంటి సమాచారం లేకపోవడంతో - వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు; హెలికాప్టర్లు తెప్పించలేక పోయారని కలెక్టర్‌ను పట్టుకుని తిట్టారు. ప్రక్క రోజు సాయంత్రానికి అన్ని పడవలూ క్షేమంగా తిరిగి రావడంతో వారు శాంతించారు.

20 మంది చావు; పట్టపుపాళాలన్నీ ఖాళీ!

ఇల్లు వదలకుంటే ప్రాణ భయం - వదిలి వెళ్తే దొంగల పోడు!

మద్రాసు నగరంతో సహా - తతిమా ప్రాంతాలలో, దేశాలలో జరిగిన విధ్వంసం దృష్ట్యా చూస్తే మన జిల్లాలో సునామి బీభత్సం పెద్ద లెక్కలోనిది కాదు. అయితే దానిపై జరిగిన ప్రచారం మాత్రం జనాన్ని భీతావహులను చేస్తున్నది. ఇళ్లు వాకిళ్లు, కొంపాగోడు, సర్వం వదలి వూళ్లు విడిచి వెళ్లి పోతున్నారు. టీవీలలో, పత్రికలలో చావు కథనాలు, గుట్టలు పడిన శవాల దృశ్యాలు చూసి; బ్రతికుంటే బలుసాకు తిని బ్రతకవచ్చు

కొరవ 11వ పేజీలో

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో...

VIKAS MODEL HIGHSCHOOL BUCHIREDDYPALEM

వికాస్

మోడల్ స్కూల్

(ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపు పొందిన సంస్థ)

గాంధీనగర్ - బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా.

L.K.G. నుండి 10వ తరగతి వరకు E.M&T.M నందు అత్యుత్తమ శిక్షణ ఇవ్వబడును.

Ph: 08622 - 272886
Cell: 94402 07327

శుభాభినందనలతో...
కరస్పాండెంట్
వికాస్ మోడల్ స్కూల్

నెల్లూరులో 'సిరామిక్' దంతాల తయారీ ల్యాబ్

దంతాలు పూర్తిగా, పాక్షికంగా లేని వారి కోసం జీవితాంతం పనిచేసే పూర్తి సిరామిక్ దంతాల తయారీ ల్యాబ్ మొట్టమొదటిసారిగా నెల్లూరులోని మా హాస్పిటల్‌లో ఏర్పాటు చేశాం. అతి తక్కువ ఖర్చుతో వీటిని అమర్చేందుకు సిద్ధంగా వున్నాం. ఈ అవకాశం వినియోగించుకోవడం ఇక మీ చేతుల్లోనే వుంది.





ఇంప్లాంట్ పద్ధతి ముందు



ఇంప్లాంట్ పద్ధతి తర్వాత

Ceramco-3 మరియు Finesse Pressceram ద్వారా

- బ్రిడ్జింగ్ పద్ధతి ద్వారా కృత్రిమ దంతాలు బిగించేందుకు పక్క దంతాలను ఎక్కువ అరగదీయనవసరం లేదు.
- ఈ దంతాలకు, సహజ దంతాలకు తేడా వుండదు.
- సిరామిక్ దంతాలకు అరుగుదల తక్కువ. దీని వల్ల ఇవి శాశ్వత దంతాల్లా జీవితకాలం అంతా వుంటాయి.
- ఇంప్లాంట్ ద్వారా ఇప్పుడు అందరికీ కృత్రిమ దంతాలు దవడల్లోనే శాశ్వతంగా అమర్చవచ్చు.
- ఎత్తుపళ్లు, పళ్ల మధ్య ఖాళీలను సరిచేసేందుకు క్లిప్పులు లేక శస్త్ర చికిత్స అవసరం లేకుండా సిరామిక్ దంతాలు అమర్చవచ్చును.

-: సంప్రదించండి :-

DNR

డా॥ డి.నారాయణరెడ్డి, MDS.,
డెంటల్ ప్రోస్థటిక్ ఇంప్లాంట్ స్పెషలిస్ట్

DNR అడ్వాన్స్‌డ్ డెంటల్ హాస్పిటల్

వెంకటరమణ హోటల్ ప్రక్కవీధి, మానసా ప్లాజా, పొగతోట, నెల్లూరు. ఫోన్: 2301346

నుడుగులు

రోడ్ల విస్తరణ మంచిదే - కాని జరుగుతున్న తీరు మంచిగా లేదు!

* వైఎస్ పర్యటనలో అధికారుల ఉదాసీనత
* నెల్లూరు కమీషనర్ గారి లంచాల కక్కుర్తి

డోలేంద్ర

మూడు రోజుల క్రితం రాజశేఖర రెడ్డి జరిపిన సునామీ పలకరింపు పర్యటన నా మటుకు నాకు చాలా ఆశ్చర్యం కల్గించింది. పాతికేళ్ల పాత్రికేయ అనుభవంలో ఎందరో ముఖ్యమంత్రుల పర్యటనలు చూశాము కానీ ఇంత సాదాసీదాగా, ఎటువంటి ఆర్భాటాలూ లేకుండా జరిపిన కార్యక్రమం మాత్రం ఎప్పుడూ చూడలేదు. మర్రి చెన్నారెడ్డి గారు రాజు వెడలె రవి తేజములరయగ అన్నట్లు తిరిగేవారు. తీవ్రమైన 1979 తుఫాను పర్యటనలో కూడా తన హోదా అంతస్తుకు ఏమాత్రం తగ్గకుండా జాగ్రత్త పడ్డారాయన. అంజయ్య, భవనం వెంకట్రామ్ వంటి వారికి వ్యక్తిగతంగా స్థాయి లేదు. కానీ పదవి ఇచ్చే వైభవాన్ని వదులుకోవడానికి ఏ మాత్రం ఇష్టపడే వారు కారు. ఎన్టీ రామారావు గారి సంగతి చెప్పనే పనిలేదు. పౌరాణిక పురుషత్వం ప్రతి అడుగులో ప్రతిఫలించేది. నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు ఏనాడూ దడబడలకు లోటు రానివ్వరు. విజయ భాస్కరరెడ్డి వస్తుంటే పల్లెటూరి పెద్దాయన తీరు జ్ఞప్తికి వచ్చేది. చదువుకునే రోజులలో జలగం వెంగళరావు వచ్చినప్పుడల్లా వెనుక నడిచే కార్ల బారు అచ్చెరువు కొల్పేది. రోడ్డు ప్రక్కన నిలబడి ఆ కాన్వాయ్‌లో ఎన్ని కార్లు వున్నాయో లెక్క పెట్టుకోవడం ఒక తమాషా. చంద్రబాబు వచ్చినప్పుడల్లా ఇటు అధికారులకు, అటు పోలీసులకు కూడా ముచ్చెమటలు తప్పేవి కావు. ఉరుకులు, పరుగులు పెడుతూ పనిచేసి; ఆయన హెలికాప్టర్ గాలిలోకి ఎగిరిన తర్వాత మాత్రమే ఊపిరి తీసుకునేవారు.

రాజశేఖరరెడ్డి గారి పర్యటన వీరెవరితోనూ పోలిక లేనిది. సాధారణంగా ముఖ్యమంత్రి వస్తున్నాడంటే జిల్లాలోని ఆ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు సమస్తం హెలిప్యాడ్ దగ్గరే గుమికూడడం సహజం. కానీ మైపాడులో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే కన్పించారు. అధికారుల హడావుడి అసలే లేదు. కనీసం హెలిప్యాడ్ దగ్గర నాలుగు కుర్చీలు, ఒక షామియానా వేయాలన్న మాట కూడా మర్చిపోయారు. ముఖ్యమంత్రి చెట్టు క్రింద నిలబడి బాధితులతో మాట్లాడారు. ఆ చెట్ల క్రిందే ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టారు. మరీ విచిత్రం సాధారణ స్థాయిలో కూడా పోలీసు బందోబస్తు లేకపోవడం. రాజశేఖరరెడ్డి గారు చెట్టు క్రింద నిలబడి మాట్లాడుతుంటే ప్రెస్ ఫోటోగ్రాఫర్లు సరిగ్గా ఆయన నెత్తిమీదకు

తొరవ 12వ పేజీలో

సముద్రం ఒడ్డునే కాకుండా నెల్లూరు టౌన్ మధ్యలో కూడా సునామీ దెబ్బ తగిలినట్లుంది - ట్రంకురోడ్లో తిరుగుతుంటే. గాంధీబొమ్మ నుంచి విఆర్ కాలేజి వరకు రోడ్డు విస్తరణ పేరుతో భవనాలను కొడుతుండడంతో ఏదో పెద్ద విధ్వంసం జరిగిందా అన్న అనుమానం కల్గుతుంది - కొత్తగా చూసే వారికి. పది రోజుల నుంచి విడతలు, విడతలుగా కూలగొడుతున్నారు. రోడ్డుకు తూర్పు ప్రక్క మయూరి హోటల్ వరకు పని పూర్తి అయ్యింది. కెవిఆర్ షెడ్, టౌన్‌హాల్, విఆర్ కాలేజి, డౌనీ హాలు చర్చి పగలగొట్టవలసి వుంది. మధ్యలో వినాయకుడి గుడి మాత్రం తాకరట. రోడ్డుకు పడమర ప్రక్క, ఇప్పటి వరకు అరాకొరగా తప్ప విస్తరణ పని జరగ లేదు. అది మొదలై పూర్తి కావడానికి ఇంకెన్ని వారాలు పడుతుందో చెప్పలేము.

ట్రంకురోడ్డు విస్తరణ మంచిదే; చాలా అవసరం కూడా. అయితే మంచి పనిచేసే విధం కూడా మంచిగా వుంటేనే ఫలితం శుభంగా వుంటుంది. ట్రంకురోడ్డు విషయంలో ఆ తీరు కన్పించడం లేదు అనడం - ఆరోపణ కాని నిజం. అధికారులెవరికీ విస్తరణపై స్పష్టత లేదు. ఏరోజు కారోజు, ఒత్తిడులు, పలుకుబడులు, ప్రలోభాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నారా అన్పిస్తుంది. మునిసిపల్ కమిషనర్ గారు హూటకొక్క ప్రతిపాదన తెచ్చి; భవనాలు, అంగళ్లు వున్న వారిని హడలు కొడుతున్నారు. రోడ్డు వెడల్పు ఎంత వుండాలి అనే విషయంలో వారికి స్పష్టమైన ఆలోచన వున్నట్లు లేదు. మొదటి రోజు రోడ్డుకు ఇరుప్రక్కలా పది అడుగుల లోపుతో సరిపెట్టారు. ఆ తర్వాత వచ్చి మరి పది అడుగులు తీసుకోవాలని

పండగల దాకా ఆగి వుంటే బాగుండేది కదా?

అనుకుంటున్నట్లు చెప్పారు. అంగళ్ల వారు గలాభా చేస్తే బెదరించారు. ఆ తర్వాత ఎందుకో మానిపేశారు.

ట్రాఫిక్ సమస్యకు ఒక పరిష్కారం చూడాలని కలెక్టర్ రాజశేఖర్ చేస్తున్న ప్రయత్నం హర్షించదగిందే. అందులో వివాదం లేదు. కలెక్టర్‌గారు ఏ పని చేసినా నిష్పాక్షికంగా చేస్తారన్న పేరు వుంది. కొంత కఠినంగా వుంటారన్న మాట కూడా నిజం. ఆయన తీరుకు జడిసి అందరూ సర్దుక పోతున్నారు తప్ప, మరొకరు ఈ పని తలపెట్టి వుంటే ఈ పాటికి టౌన్ అంతా గగ్గోలెత్తి పోయి వుండేది. అయితే కలెక్టర్ గారు ప్రచారం జరిగినంత నిష్పాక్షికంగా వున్నారా అన్నది ప్రశ్న. ఆయన కూడా పలుకుబడులకు లొంగో లేక వివాదాలకు భయపడో కొంతలో కొంత తన నిష్పాక్షికతకు మసిపూయింపు ఇస్తున్నారన్న ఆరోపణ ఒకటి విన్పిస్తున్నది. ట్రంకురోడ్లో కానీ, లీలామహల్ రోడ్లో కానీ చిన్న చిన్న అంగళ్ల మీద చూపుతున్న ప్రతాపం పెద్దవారి భవనాల విషయంలో కన్పించడం లేదు అంటున్నారు. కలెక్టర్ కూడా పెద్ద వారికొక న్యాయం, చిన్న వారికి ఇంకొక న్యాయం పాటించడం సమర్థనీయం కాదు.

భవనాలు కూలగొట్టడానికి ఎంచుకున్న సమయం కూడా బాగాలేదు. ఏ అంగళ్ల వారికైనా సంవత్సరంలో అధిక వ్యాపారం జరిగేది పండగ నెలలోనే. ఈ సమయంలో నెలంతా అంగళ్లు, వ్యాపారం లేకపోవడం ఆ చిన్న వ్యాపారులకు ఎంత కష్టమో, నష్టమో వర్ణించి చెప్పలేము. పండగల తర్వాత, జనవరి మూడవ వారం నుంచి ఈ కార్యక్రమం తలపెట్టుకుని వుంటే బాగుం

తొరవ 7వ పేజీలో

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో...

NAAZ SUPER SPECIALITY
DENTAL CLINIC
Ph: 08622 272977
Dr. SK. Gouse Mohiddin
B.D.S., FCIP, M.D.S



NAAZ LODGE
A/c మరియు Non A/c
గదులతో అందరికీ అందుబాటులో
24 గంటల సర్వీసుతో వసతి సౌకర్యం కలదు.
ఫోన్: 08622 - 273005

GLOBAL INTERNATIONAL SCHOOL, BUCHIREDDYPALEM



గత 30 సంవత్సరాలుగా మా అభివృద్ధిని కాంక్షిస్తూ మాకు సహాయ సహకారాలు అందిస్తున్న మా మిత్రులు, శ్రేయోభిలాషులు, డిస్ట్రిబ్యూటర్లు, మేధావులు, భాతాదార్లకు **నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.**

జమీలా మహల్ - నాజ్ ఏ/సి. థియేటర్
నాజ్ డెంటల్ క్లినిక్ & నాజ్ ఏ/సి.లాడ్జి
గ్లోబల్ ఇంటర్ నేషనల్‌స్కూల్
బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా

ప్రకృతికి పిచ్చి పట్టిందా?

సునామీ అనే పదమే కొత్తగా వుంది మనకు; దానివల్ల కలిగిన భయానక మానవ నష్టం మరింత విస్మయకరమైనది. ప్రకృతి ప్రకోపాలు మనకు కొత్తకాదు. తుఫానులు చూశాము; వరదలెట్లా వస్తాయో అనుభవించాము; ఉప్పెన విరుచుక పడితే ఏమౌతుందో ప్రత్యక్ష అనుభవమే; కరవు కాటకాల సంగతి చెప్పనే పనిలేదు - పిలవని పేరంటాల వలె అవి మన జీవితాలలోకి తరచూ తొంగి చూస్తూనే వున్నాయి. హరికేన్లు, టైఫూన్లు వింటూనే వున్నాము; ప్రతి ఒక్కరికీ జీవితంలో ఒక్కసారైనా భూకంపాల అనుభవం కల్గుతూనే వుంది. కానీ ఈ పాడు సునామీ ఎక్కడిదో కానీ - ఎప్పుడూ పేరైనా వినలేదు మనం. దానికంత విధ్వంస శక్తి వుందన్న సంగతి దెబ్బతిన్న తర్వాత కానీ అర్థం కాలేదు. అది అర్థమయ్యేటప్పటికే జరగవలసిన దారుణం జరిగే పోయింది. తుఫాను అయితే ఒకటి రెండు జిల్లాలు నష్టపోతాయి; ఉప్పెన వస్తే ఒకటి రెండు దీవులు, లోతట్టు ప్రాంతాలు మునుగుతాయి; భూకంపాలు వస్తే ఏదో కొద్ది ప్రాంతానికి పరిమితమౌతుంది నష్టం. కానీ ఈ సునామీ ఏకంగా దేశాలకు దేశాలనే మృత్యు బిలాలుగా మార్చివేసింది. ఇండియా, శ్రీలంక, ఇండోనేషియా, మలేసియా, థాయిలాండ్, బంగ్లాదేశ్, బర్మా వంటి దేశాలన్నీ దాని దెబ్బకు, తుఫాను గాలికి ఎండుటాకుల వలె అల్లాడిపోయాయి. ఇప్పటి వరకు చావుల సంఖ్య ఒక లక్ష అంటున్నారు; అది ఇంకా పెరిగే సూచనలే కన్పిస్తున్నాయి తప్ప - లెక్క తప్పులతో తగ్గే అవకాశం కన్పించడం లేదు. దాని మృత్యు కోరల క్రింద నలిగి ఊళ్లకు ఊళ్లే శ్మశానాలుగా మారాయి. గుట్టలు గుట్టలుగా శవాలు ప్రత్యక్షమౌతూనే వున్నాయి. శవాలను లెక్క పెట్టే ఓపిక, తీరిక కూడా ఎవరికీ లేదు. పొక్లెయిన్లు తెప్పించి, గుంటలు త్రవ్వి, కన్పించిన శవాలను లాక్కొచ్చి ఆ గుంటలలోకి విసిరేసి, మట్టి కప్పి పెట్టడం మినహా శవ సంస్కారానికి మరొకదారి కన్పించడం లేదు. అమానుషంగా, అత్యంత హృదయ విదారకంగా, ఘోరంగా, వినడానికే వళ్లు జలదరించేటట్లుగా వున్న ఆ దృశ్యాలను చూస్తుంటే గుండె చెరువౌతున్నది.

ఎంత విచిత్రమైన ఉత్పాతం ఇది? ఎక్కడో ఇండోనేషియాలో, నాలుగైదు వేల మైళ్ల దూరంలో, అదీ సముద్ర గర్భాన భూకంపం రావడం; వచ్చిన కొద్ది నిముషాలలో

జమీన్‌రైతు

అది కొన్ని వేల మైళ్ల పర్యంతం వ్యాపించడం; ఒకటికి మూడు సముద్రాలు ఉప్పొంగడం: వేలాది కిలోమీటర్ల మేర తీర ప్రాంతాలను ముంచెత్తడం; ఇవన్నీ కన్నుమూసి తెరిచే లోపల జరిగిపోవడం... అంతా కల వలె జరిగి పోయింది. ఆజన్మాంతం సముద్రపు నీళ్లలో బ్రతికే మత్స్యకారులు సైతం తమను ముంచెత్తున్న ప్రమాదాన్ని పసిగట్టలేక పోయారు. మరీ విషాదం ఏమిటంటే - సముద్రం తమపైకి పొంగి వస్తున్నా; వెయ్యి పడగల విష నాగు వలె కాటేయబోతున్నా - దాన్ని చూస్తూ నిలబడి, దాని కాటుకు నిస్సహాయంగా బలి అయిన వారి సంఖ్య వేలల్లో వుండడం. సముద్రం చెలియలి కట్ట దాటదు అనే నమ్మకంతో సముద్రం ఒడ్డునే వుండి, అమాయకంగా జలసమాధి చెందారు ఎందరో. పొంచి వున్న ప్రమాదాన్ని కొంత మేరకు అర్థం చేసుకున్న వారు కూడా - తెప్పరిల్లి, జాగ్రత్త పడే అవకాశం ఇవ్వలేదు ఆ పాపిష్టి నీటి భూతం. దాని తీరు చూస్తుంటే ప్రకృతికి పిచ్చి పట్టిందా అన్న సందేహం కల్గుతున్నది. మనిషి ఎంత ఎదిగినా, విజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా, శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంత పురోగతి సాధించినా - తన ముందు, తన శక్తి ముందు, తన ప్రవృత్తి ముందు, తన ప్రకోపం ముందు, తన కోపం ముందు మనిషన్న వాడు పిపీలికమేనన్న నిజాన్ని రుజువు చేయడం కోసం ప్రకృతి ఇంత దారుణానికి ఒడిగట్టిందా అన్పిస్తున్నది. తుఫాను రాడార్లు, భూకంప నమోదు కేంద్రాలు, ఉపగ్రహ పర్యవేక్షణలు, క్షణాలలో సమాచార మార్పిడి ప్రకియలు వంటివి ఎన్నో కనిపెట్టిన మానవ నాగరికత - ఈ ప్రకృతి వైపరీత్యాన్ని పసికట్టడంలో, అంచనా వేయడంలో, అర్థం చేసుకోవడంలో నిస్సహాయంగా చతికిల పడిన తీరు చూస్తుంటే - మనిషి పైన ప్రకృతి ఎంత పై చేయిగా వున్నదో అవగతమౌతున్నది. ప్రకృతి తలచుకుంటే మన శక్తి, యుక్తి, బుద్ధి సమస్తం నిర్వీర్యం, నిష్ఫలం అన్న వాస్తవాన్ని ఒప్పుకొని తీరక తప్పడం లేదు.

ఈ ఘోరకలి నుంచి తేరుకుని, తెప్పరిల్లి తిరిగి యథాప్రకారం జీవన యానం సాగించడానికి బాధితులకు ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని వేడుకోవడం తప్ప మనం చేయగలిగింది ఏదీ లేదు. బాధితులను ఓదార్చడంలో, చేతనైన సాయం చేయడంలో ఆయా దేశాల ప్రభుత్వాలు తమ శక్తి మేర కృషి జరుపుతున్నాయి. ప్రపంచ దేశాలన్నీ ఈ విషాద ఉపశమనానికి తమ స్నేహహస్తం చాస్తున్నాయి. అయితే ఇది కేవలం ప్రభుత్వాల సేవతో సరిపోయే ఉత్పాతం కాదు; మనిషి అన్న ప్రతివాడూ ఆపదలో చిక్కుకున్న అభాగ్యులను ఆదుకోవడానికి చేతనైన సాయం అందించవలసిన అవసరం వుంది.

జమీన్‌రైతు

31-12-1954

పేజీలు:12 వెల: 0-2-0

50 ఏళ్ల క్రితం ఈనాడు

నామినేషన్ వేసిన అభ్యర్థులు

ఈ రోజు వరకు ఆయా నియోజక వర్గాలకు ఈ దిగువ అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు తెలుస్తున్నది.

కందుకూరు

దివి కొండయ్య(కాంగ్రెస్), నూరవ రాజు సుబ్బారావు(స్వ), ఆర్.వెంకయ్య (కమ్యూ),

కనిగిరి

తూమాటి గాంధీ చౌదరి(కాం), జి.యల్లమందారెడ్డి(కమ్యూనిస్ట్)

ఉదయగిరి

మౌలాసాహెబు(కాం)

నందిపాడు

కె.వెంకటరెడ్డి(స్వ)

కావలి

అల్లంపాటి రామచంద్రా రెడ్డి (కమ్యూ)

ఆత్మకూరు

బెజవాడ గోపాలరెడ్డి (కాం), ఎం.శంకరయ్య(కమ్యూ), జీసి కొండయ్య (స్వ)

బుచ్చిరెడ్డిపాళెం

బస్వారెడ్డి శంకరయ్య(కమ్యూ), స్వర్ణ వేమయ్య(కమ్యూ)

నెల్లూరు

ఏసి సుబ్బారెడ్డి(కాం), పివి రామచంద్రారెడ్డి(కమ్యూ), ఖండవల్లి కృష్ణారావు(స్వ), పైడా సుబ్బరామయ్య (జనసంఘం)

సర్వేపల్లి

బెజవాడ గోపాలరెడ్డి(కాం), కోడూరు బాలకోటారెడ్డి(కమ్యూ)

దర్శి

రావిపాటి మహానంద(కాం), శింగరాజు రామకృష్ణయ్య(కమ్యూ)

నెల్లూరు ముచ్చట్లు

వాకాటి వీరారెడ్డి సత్రం

వాకాటి వీరారెడ్డి గారి సత్ర ప్రారంభోత్సవం 4-1-55తేది సాయంత్రం 5.30గంటలకు మద్రాసు రాయపేట పీటర్సు రోడ్డులో సత్ర భవనమున జరుగనున్నది. మద్రాసు ప్రధాని కామరాజనాడారు గారు ప్రారంభోత్సవము గావింతురు. చెట్టినాడురాజా సర్‌ఎంఎ ముత్తయ్య చెట్టి గారు, శ్రీవాకాటి వీరారెడ్డి గారి ఛాయాపట ఆవిష్కరణోత్సవం జరుపుదురు. ఈ మహోత్సవమునకు విచ్చేయ గోరుతూ ఆహ్వాన పత్రములు పంపబడినవి. ఏవైనా కారణములచే చేరక పోయినప్పటికీ, సత్రానికి విరాళాలిచ్చిన దాతలు ఆ మహోత్సవంలో పాల్గొనడం అత్యావసరం.

బ్యాంక్ ఎలెక్షన్

ఈ నెల 24తేదీన నెల్లూరు సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ల ఎన్నిక జరిగింది. ప్రతి మూడేళ్లకొకతూరి ఈ ఎన్నిక మెత్తగా జరిగిపోతూ వుంటుంది. రాష్ట్రంలో ఈ బ్యాంకి నలుగురిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొని నిలదొక్కుకొని వున్నది.

ఇతర యూనియన్ల గ్రూపుల నుంచి 21 మందిన్నీ, వ్యక్తి వాటాదారుల నుంచి 4 గురున్నూ యెన్నిక కావలసియుంది. ఈ నలుగురు తప్ప తక్కిన డైరెక్టర్లంతా అక్కడక్కడ నుంచి

కొరవ 10పేజీలో

కాకి లెక్కలకు బాధ్యులెవరు?

గత ప్రభుత్వం చెప్పిన ప్రగతి గణాంకాలు తప్పుడు లెక్కలని ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో కొందరు అధికారులు, కొత్త ముఖ్యమంత్రి ఎదుట సత్యపీఠం ఎక్కి నిజాలు వల్లించినట్లు పత్రికల్లో ప్రముఖంగా వార్తలొచ్చాయి. బాధ్యత గల ఉన్నతాధికార్ల నోట రావలసిన సుభాషితాలు దీర్ఘంగా విశ్లేషిస్తే వాలా వరకు గణాంకాలు అందాజ్‌గా వేసే అంచనాలు గానో, అటుఇటుగా వుంటే ఉజ్జాయింపు లెక్కలు గానో వుండడం సహజం. అట్లని వాటిని తప్పుడు లెక్కలుగానో, కాకుల లెక్కలు గానో దిగజార్చడం అనుచితం. ప్రభుత్వ యంత్రాంగంలో నీతి, నిజాయితీ, జవాబు దారీతనం లోపించినప్పుడు గణాంకాలు తప్పుదారి పడతాయి. కొన్ని పరిమితుల దృష్ట్యా జనాభా లెక్కలను కూడా నిఖార్సయిన గణాంకాలుగా పరిగణించలేం. గత ఎన్నికల సమయంలో తొంగి చూసిన భారీ దొంగ ఓట్ల నమోదు, ఆ తర్వాత జరిగిన తొలగింపులను దొంగ లెక్కలు గానే భావించాలి. తెలుపు, గులాబీ రంగు రేషన్‌కార్డుల్లో నమోదైన కుటుంబ సభ్యుల సంఖ్యను గుణిస్తే అది రాష్ట్ర జనాభాను మించిపోవడం దొంగ లెక్కల పాపమే. తుపానులు, కరవులు సంభవించినపుడు కేంద్రం నుంచి అధిక గ్రాంటు పొందేందుకు రాష్ట్రాలు విధిగా మేధోమర్థనం చేసి 'పెద్దంకెలు' పంపడం ఆపై తీరిగ్గా కేంద్ర పరిశీలక బృందాలు రాష్ట్రాలలో పర్యటించి

జనవాణి

టూకీగా కొన్ని దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించి 'మేధోమర్థనం' పూర్తి చేసి గోరంత సాయం అందించడం యేటేటా జరిగే తమాషా లెక్కల ప్రహసనమే. అబద్ధాలు పెరిగి పచ్చి అబద్ధాలవుతున్నాయి. పచ్చి అబద్ధాలు ముదిరి గణాంకాలుగా రూపుదిద్దుకొంటాయని వెనుకటికో గణపతి జోకొడాడట. పై దృశ్యాలను గమనించినపుడు సదరు జోకులో కొంత యదార్థం వుందన్న నమ్మకం కల్గక మానదు.

విశాఖపట్నం ఎం.రామమూర్తి

తెలుగు భాషకు ప్రాణం పోయండి

దేశ భాషలందు తెలుగు లెస్స అని ఏనాడో పొగడబడిన తెలుగు భాషకు ఇబ్బందులు వచ్చి పడుతున్నాయి. అంతరించి పోతున్న దేశ భాషలలో తెలుగు మొదటి స్థానంలో వుండడం బాధాకరం. తెలుగుతనం వుట్టిపడేలా

కొరవ 10పేజీలో

మా ఖాతాదారులకు, మా శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
KONA
AUTO SALES CORPORATION
Shop No: 7&8, CSC Complex, Near VR College
Nellore -3. Ph: 2324572, 2332569
Prop: K.V.SAI PRASAD, B.E. (MECH.)

అన్ని సూటింగ్స్, షర్టింగ్స్ & జెంట్స్ రెడీమేడ్స్‌పై
12 1/2 % తగ్గింపు
ఈ అవకాశం తేది15-1-2005 వరకు మాత్రమే
ఈ అడ్వర్‌టైజ్‌మెంట్ పేపర్ కటింగ్ తెచ్చినవారికి మాత్రమే 12 1/2 % డిస్కౌంటు మరియు మీ కొనుగోలుపై ఒక ఆకర్షణీయమైన బహుమతి ఇవ్వబడును.
విమల్ జంక్షన్ కాపువీధి, నెల్లూరు.

నెల్లూరు సంగతులు

బోగస్ కార్డులపై కన్ను

ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు అర్హులైన రేషన్ కార్డుదారులకు సరుకులు అందించాలన్న ఆలోచనతో ప్రభుత్వం బోగస్ కార్డుల ఏరివేత కార్యక్రమం మొదలు పెట్టింది. జిల్లాలోని 46మండలాల్లో 1,759 చౌక దుకాణాలున్నాయి. తెల్లకార్డులు 5, 15,485 గులాబి రంగు కార్డులు 1, 53,011 వున్నాయి. కొన్ని ప్రాంతాలలో కుటుంబాల కంటే కార్డులే అధికంగా

ప్రయోగాత్మక సర్వే ప్రారంభం

వున్నట్లు తెలుస్తుంది. దీంతో ఈ పథకం పక్కదారి పడుతుంది. జిల్లాలో 50వేలకు పైగా బోగస్ కార్డులు వున్నట్లు అధికారులు చెబుతున్నారు. వీటిని తొలగించక పోతే అర్హులకు అన్యాయం జరిగి పోతుందని పలువురు చెబుతున్నారు. కొందరు అధికారులు చౌక దుకాణదారులతో కుమ్మక్కై చౌకదుకాణదారుల వద్ద వున్న బోగస్ కార్డులను తొలగించడం లేదనే విమర్శ వుంది. సంబంధిత అధికారులపై వివిధ రకాల వత్తిళ్లు తీసుకొస్తుండడంతో వారు మిన్నకుంది పోతున్నారు. నెల్లూరులో ప్రధానంగా డీలర్ల వద్దే అధికంగా బోగస్ కార్డులు వున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ బోగస్ కార్డులను ఏరివేతకు పైలెట్ సర్వే నిర్వహించనుంది. పైలెట్ సర్వే కోసం జిల్లాలో ప్రత్యేకంగా ఒక బృందాన్ని జాయింట్ కలెక్టరు ఏర్పాటు చేశారు. ఈ బృందం బోగస్ రేషన్ కార్డులను పరిశీలిస్తుంది. ప్రస్తుతం ఈ బృందం కావలి, కోటలలో మొదల్ సర్వే నిర్వహిస్తుంది. బోగస్ కార్డుల ఏరివేతకు ప్రభుత్వం స్వీకారం చుట్టడంతో పలువురు డీలర్లు ఆందోళన చెందుతున్నారు. బోగస్ కార్డుల ఏరివేతతో లక్షల రూపాయల సరుకులు మిగిలి పోతాయి. కార్డుల సర్వే తర్వాత అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పైన వుంది.

పండుగల వరకు నగర విధ్వంసం ఆపండి

సంక్రాంతి పండుగ పూర్తయ్యే వరకు నగరంలో చేపడుతున్న రోడ్ల విస్తరణ కార్యక్రమం ఆపాలని చిన్న, మధ్య తరహా వ్యాపారస్తులు జిల్లా కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ

తొరవ 11వ పేజీలో



ఇందుకూరుపేట మండలం నరసాపురంలో సునామి ఉప్పెన బాధితులనుద్దేశించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, పిసిసి అధ్యక్షుడు తేశవరావు, చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ, ఎమ్మెల్యేలు ప్రభాకర్‌రెడ్డి, వివేకానందరెడ్డి ప్రక్కనున్నారు.

అండమాన్‌లో 'నెల్లూరు' విషాదం

సునామి ఉప్పెనకు వేలాది మంది నిశ్శబ్దంగా తలలు వంచగా నెల్లూరీయులిద్దరు తీవ్ర తాకిడికి నిలయమైన అండమాన్ నికోబార్ దీవుల్లో నుంచి తప్పించుకొని మృత్యుంజయులుగా నిలిచారు. కాని ఈ కుటుంబంలోని ఇద్దరు పిల్లలు, మరో పెద్దావిడ ప్రాణాలు కోల్పోక తప్పలేదు. తీవ్రమైన చలి, కుప్పలు తెప్పలుగా పడి వున్న శవాలు. నిద్రలేదు, తినడానికి తిండిలేదు. తాగడానికి నీళ్లు లేవు. ఇటువంటి పరిస్థితుల్లో రెండు రోజుల పాటు

ముగ్గుర్ని బలిగొన్న సునామి

గోపాలకృష్ణ కన్నబిడ్డలను, తల్లిని మాత్రం సునామి మింగేసింది. నెల్లూరు పాత వేదాయపాళెంకు చెందిన రిటైర్డ్ హెడ్ గడిపిన గోపాలకృష్ణ, శైలజల కన్నీటి గాథ ఇది. అండమాన్ నికోబార్ దీవుల్లోని ఎయిర్‌పోర్టులో ఉద్యోగం చేస్తున్న మాస్టర్ కుమార్తె శైలజను ఎనిమిదేళ్ల కిందట ఎయిర్‌పోర్టులో సెక్యూరిటీ అయిన చిత్తూరు జిల్లా రామసముద్రంకు చెందిన గోపాలకృష్ణతో వివాహం చేశారు. వీరికి జాస్మిన్ చంద్ర(6), ఆరు నెలల పాప సాయిశరణ్యాలు వున్నారు. గతంలో పూనేలో ఉద్యోగం చేస్తున్న గోపాలకృష్ణ ఆరు నెలల కిందట అండమాన్ నికోబార్ దీవులకు బదలీ అయ్యారు. దీంతో దీవుల్లో సముద్రం అంచున వున్న ఎయిర్‌ఫోర్స్

తొరవ 11వ పేజీలో

ప్రజలకు పోలీస్ 'పెట్రో' సెగ

నెల్లూరు నగరంలోని పోలీసు యంత్రాంగం వాహనాలకు ఇంధనం కొరత వెంటాడుతుంది. ప్రభుత్వం కేటాయిస్తున్న కోటా ఇంధనం చాలక ఎస్‌ఐ స్థాయి నుంచి డివిజన్ స్థాయి అధికారి వరకు స్వంత జేబు డబ్బులు లేదా పెట్రోలు బంకుల మీద పడాల్సిన పరిస్థితి నెలకొని వుంది. దీంతో పలుచేట్ల పెట్రోలు బంకుల యజమానులు, పోలీసుల దెబ్బకు లబోదిబోమంటున్నారు. ప్రస్తుతం సిఐ మొబైల్‌కు నెలకు 100 లీటర్లు, ఎస్‌ఐకు నెలకు 70 లీటర్లు, బ్లూ కోల్ట్స్‌కు రోజుకొక లీటరు పెట్రోలు, రక్షక్ మొబైల్‌కు రోజుకు మూడు లీటర్లు, హైవే మొబైల్‌కు రోజుకు 10 లీటర్లు, ట్రాఫిక్ మొబైల్ నెలకు 15 లీటర్లు ప్రభుత్వం కేటాయిస్తుంది. అయితే ఎవరికీ ఇంధనం సరిపోక పెట్రోలు బంకుల వెంబడి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొని వుంది. సాధారణంగా పోలీసుశాఖలో నేర నిరోధన, పరిశోధన నిందితుల ఆచూకీ, శాంతి భద్రతల పరిరక్షణ యిలా ప్రతి పనికీ వాహనం తప్పనిసరవడంతో ప్రభుత్వం కేటాయిస్తున్న ఇంధనం ఏమూలకు సరిపోవడం లేదు. ప్రభుత్వం మంజూరు చేసే కోటా ఇంధనానికి, వాస్తవానికి భర్చయ్యే ఇంధనానికి పొంతన వుండడం లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రభుత్వం కేటాయించే ఇంధనం నెలలో వారం రోజులు కూడా చాలని పరిస్థితి. నగరంలో ప్రతిరోజూ నిర్వర్తించాల్సిన రాత్రి గస్తీ, వివిపిల ఎస్కార్ట్ బందోబస్తు డ్యూటీలకే ఇంధనం ఆవిరై పోతుంది. నెల్లూరు రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధి

తొరవ 11వ పేజీలో


నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

గత 30 సంవత్సరాలుగా నమ్మకమైన మందులు అందించుటలో మీ ఆదరాభిమానాలు చూరగొన్న రవి మెడికల్స్ వారి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

BSNL excel Prepaid Cellular Service idea chitchat
HUTCH Airtel RIM PREPAID TATA indicom
సిమ్‌కార్డ్ & రీచార్జ్ కార్డు లభించును

రవి మెడికల్స్

మెయిన్‌రోడ్డు, బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా.
సెల్: 98482 58161. ఫోన్: 08622 - 273418




నూతన సంవత్సర శుభాకాంక్షలు

కోవూరు నియోజకవర్గ అభివృద్ధి స్ఫూర్తి దాత, ప్రజల మనిషి,
పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న
రాష్ట్ర తెలుగుదేశం ఆర్గనైజింగ్ సెక్రటరీ, మా ప్రియతమ నాయకులు
మాజీ మంత్రివర్యులు శ్రీ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గారికి



నూతన సంవత్సర
మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు



సూరా శ్రీనివాసులురెడ్డి
తెలుగుదేశం పార్టీ నాయకులు
పంచేడు గ్రామం, బుచ్చిరెడ్డిపాళెం మండలం

జిల్లా వార్తలు



వాకాడు మండలం తూపిపాళెంలో సునామి ఉప్పెన బాధితులకు బియ్యాన్ని పంపిణీ చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మీ నేరుమల్లి జనార్ధనరెడ్డి. రాష్ట్రమంత్రులు విజయరామరాజు, రెడ్యానాయక్, ఫలీదుద్దీన్ ప్రక్కన వున్నారు.

తప్పిన వారేమయ్యారో?

పోలీసులు సమర్థంగా వ్యవహరించక పోవడంతో జిల్లాలో తప్పిపోయిన వారి సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతుంది. ఈ కేసులకు సంబంధించి అతగతీ లేకుండా పోయింది. ఈ యేడాది ఇప్పటి వరకు జిల్లాలో 43 మంది తప్పి పోయినట్లు కేసులు నమోదయ్యాయి. ఉన్నట్లుండి అదృశ్యమైన వ్యక్తుల గురించి వారి బంధువులు ఇచ్చే ఫిర్యాదులు బుట్టదాఖలవుతున్నాయి. ఈ ఏడాదిలో పురుషులు 15, మహిళలు 7, బాలురు 17, బాలికలు 4 గురు అదృశ్యమైనట్లు వివిధ పోలీస్టేషన్‌లలో కేసులు నమోదై వున్నాయి. ఎవరైనా తమ అన్నో, తమ్ముడో, చెల్లెలో కన్పించడం లేదని ఫిర్యాదు చేయడానికి వెళితే పోలీసులు నుంచి కనీస స్పందన కరువవుతుంది. నెల్లూరులో ఇలాంటి కేసులు నమోదు చేయడానికి వారాల పాటు తిప్పుకొంటున్నారనే విమర్శ వుంది. కేసు నమోదు చేసిన తర్వాత అరకొర దర్యాప్తుకే పరిమితమవుతున్నారు. ఎక్కడకు వెళతాడులే అనే నిర్లక్ష్య భావం, వివాహేతర సంబంధాలు పెట్టుకొని వుండడం వల్ల కన్పించడం లేదని ఫిర్యాదు చేయడం మామూలైందంటూ, ఫిర్యాదులు చేయడానికి వచ్చిన వారి పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరిస్తున్నారు. వెంకటేశ్వరపురంకు చెందిన ఓక రంతుల్ల సొంత కారు రడుపుకంటూ కుటుంబాన్ని పోషించుకుంటుండేవాడు. ఈ ఏడాది ఏప్రిల్ 8 నుంచి కన్పించడం లేదు. నెల్లూరులోని ఆదాల రేఖ (21), గత ఏడాది జూన్ నుంచి కన్పించడం లేదు. ఈ తరహాల్లోనే ఎంతోమంది కన్పించడం లేదు. ఎవరైనా ఫిర్యాదు చేసిన వెంటనే కేసు నమోదు చేయాలి. కాని పోలీసులు

43మంది జాడలేదు

ఫిర్యాదుల పట్ల పెద్దగా పట్టించుకోకుండా, రిపోర్ట్ రాసిచ్చిన వెళ్లండి చూస్తాం.. అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శ వుంది. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత స్టేషన్ సిబ్బంది డిసిఆర్‌బికి వెళ్లి అక్కడ కేసులు పరిశీలించాలి. ఇతర జిల్లాలకు సమాచారం అందించాలి. అయితే పోలీసులు ఫిర్యాదు తీసుకొంటున్నారే తప్ప దర్యాప్తు చేయడం లేదు. గత రెండు నెలల కిందట దర్గామిట్ట రాంనగర్‌కు చెందిన సుజాతను ప్రియుడు జనార్ధనరెడ్డి మోటార్ సైకిల్

తొరవ 8వ పేజీలో

దోపిడీ కేసుల పోబిడి లేదా?

నెల్లూరులో పెరిగి పోయినదోపిడీ కేసుల్లో విచారణల్లో పురోగతి కన్పించడం లేదు. రికార్డుల్లో మాత్రం లక్షలూపాయల రికవరీ మొత్తాలు పేరుకపోతున్నాయి. దొంగతనాల కేసుల్లో 'లీసు వ్యవహార శైలిపై పలు విమర్శ తలెత్తుతున్నాయి. కేంద్ర నేర పశోధన విభాగం నేరాలను అదుపు చేయడంలో విఫలమవుతుంది. రాత్రి వేళ గస్తీ తిరిగే విషయంలో కూడా మిర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాల్సిన పోలీసు యంత్రాంగం ఆ దిశగా చర్యలు చేపట్టక పోతుండడంతో పలు సంఘటనలు పదే పదే పునరావృతమవుతున్నాయి. ఒక దాని వెంట ఒకటి జరుగుతున్న నేరాలు, సవాల్‌గా మారుతున్నాయి. ఏడాదిన్నర కిందట మూలాపేట విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రంలో జరిగిన మూడు లక్షల రూపాయల భారీ దోపిడీ వ్యవహారానికి సంబంధించి ఇంత వరకు పోలీసులు ఎలాంటి పురోగతి సాధించక పోవడం వారి సమర్థతను ఎత్తి చూపుతుంది. అలాగే పట్టణంలోని బ్యాంక్ దోపిడీ, యంజి బ్రదర్స్ ఎండి గంగాధరం ఇంట్లో 20 లక్షల రూపాయల చోరీకి సంబంధించి పోలీసు విచారణలో ఇంత వరకు ఎలాంటి ప్రగతి కన్పించడం లేదు. తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ మేనేజర్‌ను మారణాయుధాలతో తీవ్రంగా గాయపరచి దోపిడీకి విఫలయత్నం చేసిన వారిని గుర్తించడంలో పోలీసు శాఖ విఫలమైంది. దోపిడీలు, దొంగతనాలు అరికట్టడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం పనితీరుపై విమర్శలు విన్పిస్తున్నాయి. ప్రస్తుతం క్రైం విభాగంలో పనిచేస్తున్న ఎస్‌ఐలు అయిష్టంగా, మొక్కుబడిగా తమ విధులను నిర్వర్తిస్తున్నారు. సిసిఎస్ సిబ్బంది వారి స్వంత వ్యాపకాల్లో మునిగి తేలుతూ నేరస్తుల్ని పట్టుకోవడంలో విఫలమౌతున్నారు. ఎన్నికల విధులు, కొత్త ప్రభుత్వం, కొత్తగా వచ్చిన

తొరవ 8వ పేజీలో

వంటేరు ఒంటరి కాదా?

షెర్టిని వీడి రాజకీయ వైరాగ్యం పుచ్చుకున్నా ప్రత్యర్థి విషయంలో మాత్రం పట్టు సడలకుండా కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి పాములు కదుపుతున్నట్లు భావిస్తున్నారు. వంటేరు వేణుగోపాలరెడ్డి తెలుగుదేశంపార్టీకి రాజీనామా చేసి రాజకీయాలు దూరంగా వున్నా అనుచరవర్గాన్ని మాత్రం వీడలేదు. ఈయన అనుచరులంతా తెలుగుదేశంలో కొనసాగుతూ వంటేరుకు విధేయులుగానే వ్యవహరిస్తున్నారు. ప్రత్యర్థి ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి అయిన కేతిరెడ్డి రామకోటారెడ్డికి ఏ చిన్న అవకాశం దొరికినా చెక్ పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇటివల పలుమార్లు కావలి వచ్చిన వంటేరు తన అనుచరులంతా ఒక్కటిగా వుండాలని మునిసిపల్ ఎన్నికలలో పోటీచేసి తమ సత్తా ఏమిటో చూపాలని వ్యూహం రచిస్తున్నట్లు సమాచారం. రామకోటారెడ్డి నేరుగా ఎన్నికలలో దిగితే ఆయనకు వ్యతిరేకంగా తన సర్వశక్తులు

తొరవ 8వ పేజీలో

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

ఈ నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలు ప్రజల జీవితాలలో వెలుగు నింపాలని, ప్రతి యింటా ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటూ బుచ్చిరెడ్డిపాళెం మండల ప్రజలకు **నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు** తెలుపుతూ...





సదా మీ సేవలో...

శ్రీ ఏటూరి శివరామకృష్ణారెడ్డి

మండలాధ్యక్షులు, బుచ్చిరెడ్డిపాళెం

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

ఈ నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగల సందర్భంగా ప్రతి ఇల్లు సుఖశాంతులతో వెల్లి విరియాలని బుచ్చిరెడ్డిపాళెం పట్టణ ప్రజలకు

నూతన సంవత్సర

మరియు

సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ...





శ్రీ టంగుటూరి మల్లికార్జునరెడ్డి

సర్పంచి, బుచ్చిరెడ్డిపాళెం

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

స్వంత ల్యాబ్, లైబ్రరీ మరియు క్రీడాసౌకర్యములు కలిగివున్న మా కళాశాల నందు 2005-06 సంవత్సరం నుండి

డా॥ బి.ఆర్.అంబేద్కర్

ఓపన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ప్రారంభం

- విద్యార్హత కలిగిన మరియు ఎట్టి విద్యార్హత లేని విద్యార్థులు మా కళాశాల ద్వారా B.A., B.Com., మరియు B.Sc., డిగ్రీ కోర్సులు చదువుటకు అవకాశం కలదు.
- అర్హత పరీక్ష మా కళాశాలలో తే3-4-2005దిన జరుగును.
- ఇంటర్ పాసైన వారు ప్రవేశ పరీక్ష లేకుండానే డిగ్రీ చేరవచ్చును.
- Controller of Examination Dr. B.R.A.O. University, Hyderabad పేర రూ160/-లు D.D. తీసుకొని కళాశాలకు సమర్పించినచో అప్లికేషన్లు ఇవ్వబడును.
- అప్లికేషన్లు సమర్పించు చివరి తేది 15-02-2005.

పూర్తి వివరములకు

ప్రిన్సిపాల్

గుత్తికొండ శ్రీరాములు డిగ్రీ కాలేజి

రామచంద్రాపురం, బుచ్చిరెడ్డిపాళెం - 524 305

ఫోన్ : 08622 - 273336 (O) 273313 (R) Cell : 9440764864, 9440216249

నెల్లూరు సునామీల్లో
[illegible]

సీఎం సింప్లిసిటీ - మాజీ సీఎం పబ్లిసిటీ!

సునామీ ఉపద్రవం సంగతేమో కానీ ఆ పేరుతో వచ్చి పోతున్న నేతల ఉప్పెన మాత్రం జనానికి మంచి కాలక్షేపం కల్గిస్తున్నది. వచ్చిన వారు పూరకే వుండరు కదా - మాటల వరద సృష్టించి వెళ్తున్నారు. అన్నీ వట్టి మాటలే - చేసేది, చేస్తున్నది శూన్యం.

సునామీ జరిగిందని తెలియగానే, అందరికంటే ముందుగా నెల్లూరుకు రావాలని ప్రయత్నించిన వారు - ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు. 26తేది మధ్యాహ్నమే ఆయన హెలికాప్టర్ ఎక్కారు. అయితే నెల్లూరు కంటే ఒంగోలు తీరం అధికంగా నష్ట పోయిందని వార్తలందడంతో ముందుగా అక్కడకు వెళ్లారు. ఆ ప్రక్క రోజు నెల్లూరు వచ్చారు. నరసాపురం స్కూల్ ప్రాంగణంలో హెలికాప్టర్ దింపారు. ఉప్పెనలో చనిపోయిన వారి కుటుంబాలతో ఆ హెలికాప్టర్ దగ్గరే పది నిముషాలు ముచ్చటించారు. ఆ తర్వాత మైపాడు బీచ్‌కు వెళ్లారు. అక్కడ బాధిత మత్స్యకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఇది పేదల ప్రభుత్వం; పేదవాడికి నష్టం జరిగితే చూస్తూ వూరుకోము; చేతనైనంత సాయం చేస్తాము అని హామీ ఇచ్చారు. చనిపోయిన వారి కుటుంబాలకు లక్ష రూపాయలు; నష్టపోయిన వారికి పడవలు, వలలు; ఇళ్లు కోల్పోయిన వారికి పక్కా ఇళ్లు ఇస్తామన్నారు. అక్కడ నుంచి గంగపట్నం పల్లెపాళెం వెళ్లారు. అక్కడా ఇవే హామీలు. ఆ తర్వాత వాకాడు వెళ్లవలసి వుండింది. విద్యానగర్‌లో ఇందుకోసం హెలిప్యాడ్ సిద్ధం చేయడంతో పాటు; కేంద్రమంత్రి పనబాక లక్ష్మి అక్కడ ఆయన కోసం ఎదురు చూస్తూ వుండినారు. అయితే మధ్యలోనే ఆలస్యం కావడంతో, ముఖ్యమంత్రి నేరుగా గోదావరి జిల్లాల పర్యటనకు వెళ్లిపోయారు. వాకాడు సందర్శనం నిల్చిపోయింది.

ఈ పర్యటనలో ముఖ్యమంత్రి చాలా హుందాగా ప్రవర్తించారు; ఆయన పర్యటనే సాదాసీదాగా సాగింది. ఆర్భాటం, హడావుడి కన్పించనే లేదు. రాజకీయ విమర్శల జోలికి - ఒక్క ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తప్ప - వెళ్లలేదు. బాధితులను పలకరించడం వరకు మాత్రమే పరిమితమయ్యారు.

జిల్లా మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి, ఎమ్మెల్యేలు ఆదాల ప్రభాకరరెడ్డి, ఆనం వివేకానందరెడ్డి, నెలవల సుబ్రహ్మణ్యం, డిసిసి నేత సివి శేషారెడ్డి తదితరులంతా ముఖ్యమంత్రిని స్వాగతించి, సాగనంపారు.

చంద్రబాబు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ముఖ్యమంత్రికి పోటీగా సునామీ పర్యటన చేశారు. నెల్లూరు జిల్లాలో ఆయన రాక, పోకల తీరు బాధితుల పలకరింపుగా కాకా, రాజకీయ బల ప్రదర్శనగా సాగిందనడం నిజం. .రాజు వెడలె రవితేజములరయగా అన్నట్లు రెండు వందల కార్ల బారుతో ఊళ్ల మీదకు దండెత్తినట్లు వెళ్లారాయన. ప్రతి గ్రామంలో ముందుగానే జన సమీకరణ జరిగింది. చనిపోయిన 20 కుటుంబాల వారికి తలా పది వేల రూపాయల లెక్కన సహాయం స్వయంగా అందించారు. బాధితుల ఇళ్లలోకి నేరుగా వెళ్లి ఓదార్చాడు. కొందరు మత్స్యకారులు ఆయన కాళ్ల మీద పడి మరీ తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇస్కపల్లి, మైపాడు, పల్లెపాళెం తదితర గ్రామాలు తిరిగాడు. అల్లీపురంలో చంద్రమోహనరెడ్డి ఇంట సాయంత్రం ఆరు గంటలకు అన్నం తిన్నాడు. సునామీ పేరు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టాడు. పడవలపై ఏమైనా అప్పులుంటె రద్దు చేసి, కొత్త అప్పులివ్వాలని; 50 కిలోల బియ్యం పంచాలని; తలా వెయ్యి రూపాయలు పంచాలని కోరారు.

ఆరు నెలల ముందు ఇదే సునామీ వచ్చి వుంటే ఇవన్నీ తాను చేసేవాడా? ఇచ్చేవాడా? అధికారంలో

తరువాత 7వ పేజీలో



అస్థిపంజరమైన సాయిలీల. (ఇన్‌సెట్‌లో ఆమె ఫోటో)

హారర్ సినిమాను తలపించేలా అస్థిపంజరాలు!

నెల్లూరు పప్పులవీధిలోని శివాజీ నగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లోని మంచంపై కనపడ్డ రెండు అస్థి పంజరాల వ్యవహారం నగరంలో సంచలనం సృష్టించింది. కెఎసి కాలేజిలో బోటనీ లెక్చరర్‌గా పనిచేస్తుండిన బెల్లంకొండ కృష్ణయ్య మూడేళ్ల క్రితం చనిపోయారు. ఆయన భార్య సాయిలీల(40), కుమారులు అరుణ్‌కుమార్(17), వెంకటేష్ (13), కుమార్తె ప్రియ (12) శివాజీనగర్‌లోని మిద్దె ఇంట్లో వుండేవారు. ఈ కుటుంబం చుట్టు ప్రక్కల వారెవరితోనూ కలిసి వుండేది కాదట. అరుణ్‌కుమార్ మాత్రం బాడుగ ఇవ్వను, ఏవైనా వస్తువుల కోసం క్రిందకు వచ్చేవాడట. దీనివల్ల చుట్టు ప్రక్కల వాళ్లు వీరి గూర్చి పట్టించుకొనేవారు కాదట. ఈ రోజు (31తేది) విద్యుత్ మీటర్ రీడింగ్ తీయను వెళ్లిన యువకుడిని, అరుణ్ కుమార్ ఇంట్లోకి రానివ్వక పోవడంతో గొడవ జరిగింది. అతను వెళ్లి ఇంటి ఓనర్‌కు చెప్పడం, ఆమె వచ్చి చూడడంతో మంచంపై శవాలున్నాయని సంగతి బయట పడింది. ఈ వార్త నగరంలో దావానంలా ప్రాకింది. అస్థి పంజరాంది సాయిలీల, వెంకటేష్‌లుగా భావిస్తున్నారు. సంఘటన జరిగి మూడు, నాలుగు నెలలైనట్లు పోలీసులు అభిప్రాయ పడుతున్నారు. ఇంట్లో ఇన్నాళ్లు శవాలుండడం ఎలా సాధ్యం? వున్నా వాసన రాకపోవడమేమిటి?

• ఇంట్లో ఏం జరిగిందనే విషయమై సవాలక్ష సందేహాలు

శవాలున్న ఇంట్లో అన్నా, చెల్లి ఎలా వున్నారనేది భేతాళ ప్రశ్నలు. నెల్లూరులో ఇటువంటిసంఘటన ఎప్పుడూ జరగలేదు. మచంపై అస్థి పంజరాలను చూస్తుంటే ఇంగ్లీషు సినిమా 'మమ్మీ' గుర్తుకు వచ్చేలా ఒళ్లు జలదరిస్తుంది. పోలీసు లోతు దర్యాప్తులో గాని వాస్తవాలు బయట పడవు.

ఉత్తమ సేవలు! అత్యుత్తమ అనుభూతులు!!
శ్రీ సత్యనారాయణ స్వామి వారి (S.S.) కళ్యాణ మండపం
బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా. ఫోన్: 273358
బుచ్చిరెడ్డిపాళెం పట్టణ ప్రజలకు మరియు మండల ప్రజానీకానికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో... ప్రొ: తిరిపతి రాధాకృష్ణయ్య

అందరికీ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
విజయ లేబొరేటరి
ఒబిసిటీ క్లినిక్ - 2000 A.D.
థైరోకేర్ - నెల్లూరు
మా 'విజయ లేబొరేటరి' 20వ వసంతంలోకి అడుగిడుతున్న తరుణాన మరియు ఒబిసిటీ క్లినిక్-2000AD 5వ వార్షికోత్సవ సందర్భంగా అందరికీ మా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు.
స్పెషల్ డిస్కౌంట్ ఆఫర్ - జనవరి 31 వరకు
- అన్ని రోగ నిర్ధారణ పరీక్షలపై 20% డిస్కౌంటు ఇవ్వబడును.
- ఉచితంగా ఒబిసిటీ కౌన్సిలింగ్ చేయబడును.
- అధిక బరువు & లావు తగ్గింపుకై 20-50% డిస్కౌంటు ఇవ్వబడును.
- LIC & SBI Life పాలసీదారులకు పరీక్షలు చేయబడును.
- గల్ఫ్ దేశాలకు వెళ్ళేవారికి హెల్త్ చెకప్ చేయబడును.
- హార్మోనల్ మరియు ప్రత్యేకమైన రోగ నిర్ధారణ పరీక్షల రిపోర్టులు కేవలం 48 గం॥లలో ఆన్‌లైన్ ద్వారా ఇవ్వబడును.
ఆరోగ్యం-23 ప్రొఫైల్: థైరాయిడ్, గుండె, లివర్, కిడ్నీలకు సంబంధించిన 23పరీక్షలు Rs.600/-లకే చేయబడును.
ముఖ్య గమనిక: నిండు నూరేళ్ళు మంచి ఆరోగ్యంతో జీవించాలనుకుంటున్నారా? అయితే నేను రచించిన 'మీరు - మీ ఆరోగ్యం' పుస్తకం చదవండి.
-: ప్రతులకు సంప్రదించండి :-
డా॥ M. పెంచలరెడ్డి, M.D., D.C.P.,
రోగ నిర్ధారణ శాస్త్రవేత్త మరియు స్థూలకాయం వైద్య నిపుణులు
16/710-A, ఇందిరాభవన్ రోడ్డు, నెల్లూరు - 524 001. ఆం.ప్ర.
ఫోన్: 0861-2324405, సెల్: 9347104625

EXCALIBUR న్యూ ఇయర్, సంక్రాంతి గ్రేట్ సేల్ PAN AMERICA COMFORT CLOTHING
సకుటుంబ రెడిమేడ్ వస్త్ర ప్రపంచం చందనలో
మీ చిన్నారులకు, మీకు కావాల్సిన అన్ని రకాల రెడిమేడ్స్ పై డబుల్ డిస్కౌంట్
తగ్గింపు ధరలపై 10% స్పెషల్ డిస్కౌంట్

చందన బ్రదర్స్
G.T. రోడ్
నెల్లూరు
CREDIT CARDS ACCEPTED
FOX ZODIAC TRIGGER
అన్ని ప్రముఖ కంపెనీల జీన్స్ ★ టీ షర్ట్స్ ★ మెన్స్ వేర్ ★ కిడ్స్‌వేర్ ★ షర్ట్స్ ★ క్యాజువల్స్ ★ ఉడీ[illegible] ★ డ్రెస్ మెటీరియల్స్

DR UTTHAMA HOTEL
డిఆర్ ఉత్తమ వారి
నూతన సంవత్సర శుభాకాంక్షలు
న్యూ ఇయర్ బిరియాని బొనాంజా
3 Kg ఫ్యామిలి ప్యాక్
(మల్టీపర్పస్ కంటైనర్‌తో సహా)
500 మి.లీ. పెప్సీ పెట్ బాటిల్
500మి.లీ. ఫ్యామిలీ ప్యాక్ ఐస్‌క్రీమ్
బిరియానీ స్వీట్ పూర్తిగా ఉచితం!
చికెన్ బిరియాని Rs.249
మటన్ బిరియాని Rs.299
ఈ అవకాశం 31.12.2004, 01.01.2005, 02.01.2005 తేదీలలో మాత్రమే
మీ కోరుకుంటే 50కి పైగా
వెరైటీ వెజ్ & నాన్-వెజ్ బఫే వంటకాలతో
[illegible]
ఈ అవకాశం తేది 31.12.2004 మరియు 01.01.2005 రాత్రి 7.30 ని॥ నుండి మాత్రమే
ముందుగా బుక్ చేసుకోండి వివరాలకు - 2317777/98486 27220

నెల్లూరుముచ్చట్లు

6వ పేజీ తరువ

లేరు కాబట్టి ఏమి మాట్లాడిపోతుంది; అంతే.

అద్వానీ - వెంకం

బిజెపి అగ్రనేత ఎల్కె అనీ ఎంటి బిట్టుక వచ్చారు - మ్యా నాయుడు గారు. 29తేది తు. కృష్ణపట్నం, పల్లిపాలెంలలో ఇద్దరిని తిరిగారు. అయితే అద్వానీ వెనిపి ఉంటే; చంద్రబాబు వలి చారు విమర్శల బోలికి వెళ్లకుండా వాగా మాట్లాడి వెళ్లారు. సమగ్ర కీతీర ప్రాంత అభివృద్ధి పథకం తయచేసి.

అమలు చేయాలని కోరారాయన.

నేదురుమల్లి జనార్దనరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, జాతీయ కాంగ్రెస్ నేత నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు కూడా సునామీ బాధితులను ఓదార్చారు. 29తేది ఉదయం మైపాడు, పల్లిపాళెం గ్రామాలు; సాయంత్రం తూపిలిపాళెం సందర్శించారు. సహాయ కార్యక్రమాల విషయంలో అధికారులు మరింత చురుకుగా పని చేయాలని కోరారు.

సునామీ బాధితులకు వసంతలక్ష్మి సాయం

సునామీ ఉప్పెన తాకిడికి ఎదుర్కొన్న గంగపట్నం పల్లిపాళెంలో 26తేది రాత్రి నెల్లూరులోని వసంతలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వసంతలక్ష్మి పర్యటించి నిరాశ్రయులైన వారికి దుప్పట్లు పంచారు. 27తేది డాక్టర్ రవి నేతృత్వంలో పలుపురు డాక్టర్లు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి గ్రామస్తులకు మందులు పంచి పెట్టారు. ప్రభుత్వాధికారులు సకాలంలో స్పందించక పోయినా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు త్వరగా స్పందించి బాధితులను ఆదుకోవడం ప్రశంసనీయం.

చిన్నారి హార్ట్ ఫౌండేషన్‌కు సాయం

రత్నం విద్యా సంస్థల ఛైర్మన్ శివి రత్నం నేతృత్వంలో గుండె జబ్బులతో బాధ పడుతున్న చిన్నారులకు ఆపరేషన్లు చేయించేందుకు ఏర్పాటైన చిన్నారి హార్ట్ ఫౌండేషన్‌కు నెల్లూరు కావేరీకి చెందిన డాక్టర్ ఎంఎస్ కొస



పేరు మార్పు

నా పేరు డగుపూడి రోదండ రామయ్య (గ్రుంటిస్సు) జగదేవిపేట గ్రామము. ఈ పేరును డగుపూడి రోదండరామిరెడ్డిగా గెజిట్‌లో పబ్లిష్ అయినది. కావున నా పేరు డగుపూడి రోదండరామిరెడ్డిగా మార్చడమైనది.

డి.కోదండరామిరెడ్డి

ల్మమ్మ, మన్నెం పుల్లలతల్లి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. దాతలకు శివి రత్నం కృతజ్ఞతలు

రోడ్ల విస్తరణ

2వ పేజీ తరువ

డేది. పండగ పూట ఆ ఇళ్లలో తాండవించే విషాదం ఎవరికి సంతోషం చెప్పండి?

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో...



శ్రీవివేకానంద

(E.M&TI) హైస్కూల్

(ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపు పొందిన సంస్థ)

గాంధీనగర్ - చిరెడ్డిపాళెం, నెల్లూరు జిల్లా.

L.K.G. నుండి Xth Cs వరకు అత్యుత్తమ శిక్షణ ఇవ్వబడును.

మండలపట్టణ ప్రజలమా పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విదాలకు, వారి తల్లిదండ్రులకు

మూతిన సంవమియు సంక్రాంతి శుభాకాంక్షలు.

అభినందనలతో...

కరస్పాండెంట్

శ్రీ వివేకానంద హైస్కూల్

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

డాల్డా స్వీట్స్

బెంగాలీ స్వీట్స్

లక్ష్మీ

LB

స్వీట్స్ & బేకరి

నేతి స్వీట్స

కోవా స్వీట్స

ప్రా॥బి.శ్రీనివాసులు

మెయిన్‌రోడ్డు, బుచ్చిరెడ్డిపాళెం, ఫోన్: 273334

బ్రాంచి : ముంబాయిరోడ్డు, బుచ్చిరెడ్డిపాళెం

బర్త్‌డే ఫంక్షన్లకు, పెళ్ళిళ్ళకు అన్ని కార్యములకు స్వీటు, బేకరి మరియు ఐస్ క్రీం సకాలములో ఆర్డర్‌పై సప్లయి చేయబడును

న్యూ ఇయర్

కేక్ ఎగ్జిబిషన్ కం సేల్స్

స్థలం : ఆర్యభవన్, ముంబాయిరోడ్, బుచ్చిరెడ్డిపాళెం.

31-12-2004 నుండి 1-1-2005 వరకు మాత్రమే.

క్వాలిటీ "మా" స్పెషాలిటీ



నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో




శ్రీమతి సోనియా గాంధీ

AICC అధ్యక్షురాలు



కీ॥శే॥శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి గారు

మాజీ ఎంపి., ఒంగోలు



శ్రీ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

ముఖ్యమంత్రి

కలి నియోజక వర్గ ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా హృదయ పూర్వక నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.

ప్రజలందరు పాడి పంటలు, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో కలకాలం వర్థిల్లాలని మనసారా ఆకాంక్షిస్తూ ...



మాగుంట శ్రీనివాసులురెడ్డి

ఎంపి., ఒంగోలు

మాగుంట పార్వతమ్మ

శాసనసభ్యులు, కావలి



అపార్టుమెంటుకు ప్రహరీ సగం - కాదు వాస్తు విధానం!

టి.నరసారెడ్డి నెల్లూరు

* అపార్టుమెంటుకు ప్రహరీ సగం వరకే కట్టారు. ఉత్తరం, తూర్పు, దక్షిణం ఖాళీ! ఇలా వుంచవచ్చా?

ప్రహరీ ఏ నిర్మాణానికైనా రక్షణ కవచం. ఏ భాగానికా భాగాన్ని ప్రహరీతో పూర్తి చేస్తూ కుడి ఎడమలు ఖాళీగా వదలకూడదు. కాపురస్థులకు మనశ్శాంతి వుండదు.

వాసు సందేహాలు-సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 0861-2338159
4వ వీధి, గాయత్రినగర్,
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4

కె.జానకీరామయ్య నాయుడుపేట

* మా యింటికి పశ్చిమంలో రెండు గేట్లు పెట్టారు. ప్లాను గీశాను. వివరించండి?

పశ్చిమంలో రెండు గేట్ల వల్ల ఒకటి ఉచ్చుమై, మరొకటి నీచమవుతుంది. అందువల్ల పశ్చిమ నైరుతి, తెరువబడి, రాక్షస స్థానం బలపడుతుంది.

ఎం.నాగేశ్వరరావు హైదరాబాద్

* మా అపార్టుమెంటు క్రింద కారు పార్కింగ్ స్థలంలో ఆగ్నేయం సెప్టిక్ ట్యాంకు కట్టారు. అలా నిర్మించవచ్చా?

ఏ నిర్మాణానికైనా ఆగ్నేయంలో సెప్టిక్ ట్యాంకు అగాధమై, స్త్రీల అనారోగ్యానికి, మానసిక ఒత్తిడులకూ కారణమవుతుంది.

ఆర్.లక్ష్మీబాయి గుంటూరు

* మాది దక్షిణపు ముల్లు. నైరుతిలో కాకుండా పశ్చిమం మధ్యలో గది నిర్మించాము. దాని వైన, నైరుతిని వదలవచ్చా?

మీరు పై నిర్మాణం చేపట్టడలచి అలా గదులు కట్టారుకదా? తాత్కాలికమే కాబట్టి పర్వాలేదు. నైరుతి గది కట్టిన తర్వాత దానిపై వాటర్ ట్యాంకు పెట్టండి.

పోబిడి లేదా?

5వ పేజీ కొరవ

* నైరుతి స్థానంలో అగాధం వుంటే ప్రాణాపాయం అని రాశారు? ఎందుకలా సంభవిస్తుంది?

పశ్చిమ, దక్షిణ స్థానాలకు మూల స్థానమైన నిరుతికి 'కర్త' నైరుతి రాక్షసుడు. అక్కడ లోపం సంభవిస్తే రాక్షసుడు విజృంభిస్తాడు. అంచేత, రోగం, మరణం కారణాలవుతాయి.



ఇందుకూరుపేట మండలం పల్లెపాళెంలో సునామి ఉప్పెన బాధితులను పరామర్శిస్తూ మాట్లాడుతున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు ఎల్.కె.అద్వానీ, ప్రొఫెసర్ లక్ష్మణ్, బండారు దత్తాత్రేయ, వెంకయ్యనాయుడు, సురేష్‌రెడ్డి, దువ్వూరు రాధాకృష్ణారెడ్డి ప్రక్కన వున్నారు.

జిల్లా ఉన్నతాధికారులతో నేర పరిశోధన పూర్తిగా కుంటుపడింది. నేర పరిశోధన విభాగానికి, పోలీసు యంత్రాంగం కల్పిస్తున్న సౌకర్యాలు అంతంత మాత్రంగానే వుండడం వల్ల కేసుల దర్యాప్తులో పురోగతి లేదని ఈ విభాగంలో పని చేస్తున్న సిబ్బంది చెబుతున్నారు.

అప్పుకు గూడూరులో లింకులు

కాంచీపురంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయ మేనేజర్ శంకరరామన్ హత్య కేసులో ముద్దాయి అప్పుకు గతంలో గూడూరుతో సన్నిహిత సంబంధాలున్నట్లు తాజా దర్యాప్తులో వెల్లడయ్యింది. అప్పు తన నేర నడతను ఇక్కడ నుంచే ప్రారంభించినట్లు తెలుస్తుంది. 1973 ప్రాంతంలో తమిళనాడులో మద్య నిషేధం అమలులో వున్న సమయంలో గూడూరు నుంచి మద్రాసుకు దొంగ సారా రవాణా అనుకూలంగా వుంటుందని ఉత్తరాంధ్ర నుంచి వచ్చిన అక్రమ సారా వ్యాపార స్మగ్లర్లు గూడూరులో సొసైటీ సెంటర్‌ను ఏర్పాటు చేసుకొన్నారు. సారా స్మగ్లర్లు కుమారస్వామి, సారా రఘురామయ్య, బండి సుధాకర్, లక్ష్మణ్‌లకు అప్పు తాను చంద్రశేఖర్ రెడ్డిగా పరిచయం చేసుకొని స్మగ్లింగ్ కార్లకు డ్రైవర్‌గా పనిచేసేవాడట. గూడూరు కారు డ్రైవర్లు ముద్దుగా అబ్బుగా పిలిచే అప్పు కారు డ్రైవింగ్‌లో బహు నేర్పరని ఆ రోజుల్లో అతనితో సన్నిహితంగా వుండే డ్రైవర్లు చెప్పారు. రాత్రి 11 గంటలకు దొంగ సారా లోడుతో కారులో బయలు దేరి తిరిగి తెల్లారే సరికి 'అప్పు' గూడూరులో వుండేవాడట. ట్రిప్పుకు ఆ రోజుల్లో 500 రూపాయలు తీసుకొనేవాడని దర్యాప్తులో తేలింది. తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లు అప్పు ఇక్కడే చందనం స్మగ్లర్‌గా మారి ఆ తర్వాత విదేశాలకు చందనాన్ని రవాణా చేసే పర్మిట్లు కూడా సంపాదించిన విషయం పాఠకులకు విదితమే. 1973 నుంచి 83 వరకు గూడూరులోనే వుండిన అప్పు 1994 ప్రాంతంలో క్వారీ కొనేందుకని గూడూరు వచ్చినట్లు చెబుతున్నారు. అప్పట్లోనే గూడూరు పోలీసులు అప్పు మీద నిఘా పెట్టి వుంటే అప్పు నేర చరిత్ర ఇంతగా పెరిగేది కాదంటున్నారు.

సునామి బాధితులను ఆదుకొంటాం

రాష్ట్రంలో ఊహించని విధంగా సంభవించిన ఉప్పెన కారణంగా నష్టపోయిన పేద మత్స్యకారులను, చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొంటుందని మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డి హామీ ఇచ్చారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శత్రుచర్ల విజయరామరాజు, మత్స్యశాఖ మంత్రి ఫరీరుద్దీన్‌తో కలిసి 29తేది వాకాడు మండలం కొండూరుపాళెం, తూపిలిపాళెం గ్రామాలలో పర్యటించారు. ఉప్పెన కారణంగా నష్టపోయిన మత్స్యకారుల కుటుంబాలకు తక్షణం 25కేజీల బియ్యం ఇస్తున్నామని, బోట్లు, వలలు నష్టపోయిన వారికి తగిన సహాయం అందించేందుకు, పునరావాసం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు జనార్దనరెడ్డి చెప్పారు. మత్స్యకారులను ఆదుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల సాధనకు ప్రయత్నిస్తానన్నారు. వాకాడు మండలంలో 9గ్రామాలు దెబ్బతిన్నాయని, కొండూరుపాళెంలో 2.40 లక్షల విలువ చేసే 6 ఫిబర్ బోట్లు, 4.31లక్షల విలువ చేసే 54 క్యాటమరాన్లు, 1.90లక్షల విలువ చేసే 28 ఇంజన్లు, 12లక్షల విలువ చేసే 62 వలలకు నష్టం జరిగినట్లు అంచనా వేశారు. సాంఘిక సంక్షేమ మంత్రి రెడ్యానాయక్, గూడూరు ఎమ్మెల్యే ప్రకాశరావు, గూడూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యంరెడ్డి కూడా మంత్రుల వెంట పర్యటించారు.

కలువాయిలో పంచాయతీ స్థలాల కబ్జా

కాదేదీ కబ్జాకు అనర్హం అన్న చందంగా కలువాయి పంచాయతీ ప్రధాన కూడళ్లలోని అతి విలువైన స్థలాలను కబ్జాదారులు కబళించి వేశారు. ఏలిన వారు, ఏలుతున్న వారు పంచాయతీ స్థలాలను తమ తాత ముత్తాతల ఆస్తులు దానం చేసినంత చొకగా ఆక్రమణలదారులకు అప్పగిస్తున్నారు. ఓటుకు, కులానికి, వర్గానికి, రుబాబుకు, డబ్బుకు, గొప్పకు కొంత ఇలా ఎంత పడితే అంతే లక్షల రూపాయల విలువైన స్థలాన్ని నాయకులు ఊడ్చేశారు. చివరకు బస్టాండులో ప్రయాణికుల కోసం నిర్మించిన మరుగుదొడ్లను సైతం వీళ్ల బాబు సొత్తు మాదిరి దానం చేశారు. గత నాలుగేళ్లుగా ఈ మేజర్ పంచాయతీకి రెగ్యులర్ ఇఓ లేక సరైన పాలన కరువైంది. సచివాలయ వ్యవస్థ ప్రారంభం నుంచి నేటి వరకు మండలంలోని మజరా గ్రామాలకు చెందిన అర్హతలేని కార్యదర్శులకు ఈ పంచాయతీ ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పజెప్తున్నారు. వీరు తమకు ఈ బాధ్యతలు మూడునాళ్ల ముచ్చటగా భావిస్తూ పంచాయతీ అభివృద్ధికి తర్పణం వదలి తమ జేబులు నింపే డ్యూటీలనే చేసుకెళ్తున్నారు. గర్భవతికి పురిటి నెప్పులు తప్పవన్నట్లు ఇన్‌ఛార్జి కార్యదర్శులు పెంచుకున్న అవినీతి పాట్లు పగల్తాయన్న సమయానికి వీరు బాధ్యతల నుంచి తప్పించుకొని సురక్షితంగా వెళ్లిపోతున్నారు. ఇన్‌ఛార్జి కార్యదర్శుల పాలన మూలంగా 2001 నుంచి నేటి వరకు గ్రామంలోని ప్రజల నుంచి దండాల్సిన ఇంటి, కొళాయి పన్నుల బకాయిలు 20లక్షలకు పైగా ఆగి పోయి వున్నాయి. బకాయిలు చెల్లించని వారిపై చర్యలు తీసుకొన్న దాఖలాలు లేవు. దీంతో ఏటికేడాది నిబ్బందికి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. వీధి లైట్ల కొనుగోలుకు డబ్బులు లేని మాట అటుంచి ఒక్కోసారి విద్యుత్ బిల్లులు చెల్లించక పోవడంతో ట్రాన్స్‌కో వారు పంచాయతీకి విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నారు. అధికారుల పనితీరును ప్రశ్నించే వారు కరువైనందునే ప్రస్తుతం కలువాయి పంచాయతీ కాటికి కాళ్లు చాపేసి పాడి కోసం ఎదురు చూస్తోంది.

వెంగంపల్లిలో అతిసార

అనంతసాగరం మండలం వెంగంపల్లి గ్రామంలో అతిసార వ్యాధి సోకి ఇద్దరు మృతి చెందారు. గత వారం రోజులుగా గ్రామస్తులను అతిసార వ్యాధి కుదిపేస్తుంది. సుబ్బారెడ్డి (70), వీరిజన్ (25) మృతి చెందగా, మరో గర్భిణికి అతిసార మూలంగా అబార్షన్ కూడా చేయాల్సి వచ్చింది. ఇంత జరుగుతున్నా వైద్య ఆరోగ్య శాఖాధికారులు గ్రామం వైపు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.

ఒంటరి కాదా?

5వ పేజీ కొరవ

ఒడ్డి పనిచేయడానికి అందరినీ సిద్ధం చేస్తున్నారు. ఈలోగా కాంగ్రెస్ నేతలతో సన్నిహితంగా వుంటూ తమ అనుచరులకు ఏ ఇబ్బంది వచ్చినా తనకున్న పరిచయాలతో సమస్యలు పరిష్కరిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కూడా వంటేరు, కాంగ్రెస్ అభ్యర్థి మాగుంట పార్వతమ్మ గెలుపుకు కృషి చేశారని ఆయన అనుచరులే చెబుతున్నారు. పార్టీలోనే అసమ్మతి నేతగా వుంటూ ఇబ్బంది పెట్టిన రామకోటారెడ్డి ప్రస్తుతం కావలి రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించడం వంటేరు జీర్ణించుకోలేక పోతున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో దేశం పార్టీకి వంటేరు గండం వున్నట్లు దేశం నాయకులే అంగీకరించక తప్పడం లేదు.

వారేమయ్యారో?

5వ పేజీ కొరవ

మోద ఎక్కించుకెళ్లారు. ఆ రోజు నుంచి తన తల్లి కన్పించడం లేదని ఆమె కుమారుడు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే పోలీసులు పెద్దగా పట్టించుకోలేదు. జనార్దనరెడ్డిని విచారించమని పత్తిడి తేవడంతో పోలీసులు అతన్ని తీసుకొచ్చి అతనికి ఎలాంటి సంబంధం లేదని వదిలేశారు. వారం తర్వాత సుజాత దొంతాలి అడవిలో శవమై వుండింది. అప్పుడు రూరల్ పోలీసులు జనార్దనరెడ్డిని అదుపులోకి తీసుకొని విచారిస్తే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. అంటే నాల్గవ పట్టణ పోలీసులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారో స్పష్టంగా అగమౌతుంది. జిల్లాలో తప్పిపోయిన వారిని గుర్తించి వారి బంధువులకు అప్పగించాల్సిన అవసరం ఎంతైనా వుంది.



కావలి మండలం ఉట్టూరు పట్టపుపాళెంలో ఉప్పెన బాధితులను ఓదార్చుతున్న తెలుగుదేశం పార్టీ సర్వాధినేత చంద్రబాబు నాయుడు.

బ్రాహ్మణ వివాహ సంబంధాలకు
సంప్రదించండి
ఫోన్: 0861 - 2316351

సినిమా

ృంగారంలో సాంప్రదాయం

ఓవ్వతి ష్యాంప్ తార ప్రస్తుతం వైవిధ్యమైన పాత్రల ద్వారా ప్రేక్షకుల అభిమానాన్ని చీమకోవాలని మాస్తున్న యలలిత సమయం దొరికితే శాస్త్రీయ నృత్య ప్రదర్శనలిస్తుంది. ఈ విషయమై ఆమె మొతూ శోభానాయుడి గారి వద్దకు వెళ్లి ఆవిడ రూపకాల్లో భాగస్వామినై ప్రాక్టీసు చేస్తున్నాను. అక్కడి పిల్లలందరూ అక్కా... అక్కా అంటూ పిలుస్తూ నాతో దగ్గరయ్యారు. తిరుమల బ్రహ్మోత్సవాలలో ఒక

జయలలిత

ప్రదర్శనిచ్చాం. నేను వెంకటేశ్వరస్వామిగా శోభానాయుడు పద్మావతిగా అభినయించాం. గోదావరి పుష్కరాలలో కృష్ణ పారిజాతం బ్యాలెలో నేను కృష్ణుడిగా ఆవిడ సత్యభామగా నర్తించాం. చూసినవాళ్లు ఇంత విద్య పెట్టుకొని ఇన్నాళ్లు సినిమాల్లో అటువంటి పాత్రలు ఎందుకు చేశానమ్మా అనరు

తరువ 11వ పేజీలో

ఎడబాటు ఎదలో చోటు

హీరో సయీఫ్ అలీఖాన్, అమృతాసింగ్ ప్రేమించి పెళ్లి చేసుకొన్నా కొన్ని కారణాల వల్ల దూరమయ్యారు. 13ఏళ్ల ఎడబాటు తర్వాత ఈ మధ్య సయీఫ్ ధోరణి మారింది. నేను ఆవేశ పరుణ్ని, చటుక్కున కోపం వచ్చేస్తుంది. ఆ కోపంతో ఏం అంటానో, ఏం చేస్తానో దాని పర్యవసానం ఎలా వుంటుందో ఊహించను. మా ఇద్దరి ఎడబాటు వల్ల ఎక్కువ మానసిక వేదన అనుభవిస్తున్నది నేనే. వేర్వేరుగా వుంటేనే ఆత్మీయతలు, ప్రేమలు, ఎదురు చూపులు, సుదీర్ఘ నిరీక్షణలు రూపుదిద్దుకొంటాయి. దూరమైనా ప్రతివారం మా పిల్లలు నా దగ్గరకు వస్తుంటారు. నేను వాళ్లతో సరదాగా చిలిపిగా ఆడుకొంటుంటాను. నా తల్లితండ్రులు అమృత దగ్గరకు వెళ్తుంటారు. ఆమె వాళ్లతో దగ్గరగా వుంటుంది.


మారిన సయీఫ్

ఆమె నన్ను పల్లెత్తుమాట బయట అనడం లేదు. ఇంతింత ప్రేమాభిమానాలు, ఆర్ద్రతలు మా గుండెల్లో వుండగా మేం ఇద్దరు వేర్వేరు జీవితాలు ఎందుకు గడపాలంటున్నాడు సయీఫ్. ఈ మాటలే వారిద్దరూ మళ్లీ దగ్గరవుతున్నారనే దానికి సంకేతమని బాలీవుడ్‌లో చెవులు కొరుక్కొంటున్నారు.

పాటల ప్రేమికుడు

యువ సామ్రాట్ నాగార్జున తాను పాటల ప్రేమికుడనని చెప్పారు. మాస్ చిత్రం బాగా ఆడుతుండడంతో నాగార్జునలో గం కన్పడింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాస్ పాటలు వేసే నృత్య దర్శకుని చేత లారెన్స్ చేయిస్తారు. నేను చేశానన్నాను. అయితే తీరా సినిమా

తరువ 11వ పేజీలో



'బాలు'లో పవన్ కళ్యాణ్

కాశ్మీరాషా సెక్స్ నిషా

ఎస్‌బాస్, జంగిల్ చిత్రాల్లో నటించి సెక్స్‌బాంబ్ ఇమేజ్‌ను సంపాదించిన సుందరాంగి కాశ్మీరాషా బాలీవుడ్‌లో మరికొన్ని సంచలనాలు సృష్టించేందుకు సన్నాహాలు చేస్తోంది. 1993లో మిస్ ఇండియాగా మోడలింగ్‌లో రాణించిన తర్వాత పలు చిత్రాల్లో నటించిన కాశ్మీరాషా చాలా రోజుల తర్వాత వాస్తవ్ చిత్రంలో ఐటమ్‌సాంగ్‌తో కుర్ర కారుని మాషారెత్తించింది. పెళ్లి చేసుకొని కొంత కాలం తెరమరుగైన కాశ్మీరాషా తన భర్త బ్రాడ్ సహకారంతో 'మై బాలీవుడ్ బ్రిడ్జి' అనే హాలీవుడ్ చిత్రాన్ని నిర్మిం చింది. దీని తర్వాత రోషిణి, సిస్టమ్, రేవతి తదితర చిత్రాల్లో నటించే అవకాశం వచ్చింది. ఈ చిత్రంలో ఆమె వినిరే సెక్స్‌బాంబు లేవిటనేది సర్వత్రా చర్చనీయాంశమయ్యింది. ఈ చిత్రాల్లో నటిస్తూనే కాశ్మీరాషా ఒక చిత్రానికి దర్శకత్వం వహిస్తుంది.

మళ్లీ బిజీ

పేరు మార్చుకోనన్న హీరోయిన్

బాలీవుడ్‌లో ప్రముఖునిగా గుర్తింపు కల్గిన దర్శక, నిర్మాత సుభాష్ ఘాయ్ నిర్మించిన కిస్నాచిత్రంలో నటిగా ఇషా శర్వాణి తెరంగేట్రం చేస్తోంది. ఈ సినిమా కోసం ఆమెను తీసు కొన్నప్పుడు మిషగా ఆమె పేరును ఘాయ్ మార్చాలనుకున్నాడు. కాని ఇషా ఒప్పుకోలేదు. నేను నటిని కాక ముందు ఇష పేరుతో డ్యాన్సర్‌గా గుర్తింపు తెచ్చు కొన్నాను. అందువల్ల పేరు ఎలా మార్చు కొంటానని ఇష తెగేసి చెప్పింది. ఘాయ్ గారు ఈ సినిమా కథను చెప్పిన వెంటనే నాకు, మా వాళ్లకూ కళ్లల్లో నీళ్లు తిరి గాయి. ఈ సినిమాలో నేను నటించాలనే నిర్ణయం అందరం కలిసి తీసుకొన్నాం. కిస్నా చిత్రంలో ఒక పాటకు ఇష తల్లి దక్ష నృత్య దర్శకత్వం వహిస్తుంది.

ఆ నగ్నసుందరి నేను కాదు

ఇటీవల పర్ఫం ఫేం త్రిష బాత్‌రూం దృశ్యాలు వీడియో రూపంలో ఒక వెబ్‌సైట్‌లో ప్రత్యక్షం కావడం అందరికీ విస్తుపోయేట్లు చేసింది. ఈ వ్యవహారమై త్రిష మాట్లాడుతూ నేవలం నా పేరు ప్రతిష్టల్ని దెబ్బ తీసుకొనే దుష్టశంతో కంప్యూటర్ జిమ్మిక్స్‌తో వెబ్‌సైట్లలోని ఏదో ఒక ఆక్షిలాన్ని దానిగా భ్రమంచేట్లు చేశారు. ఇప్పటి దాకా వెబ్‌సైట్లలో దర్శనమిస్తూ వచ్చిన నీ తారల ఆక్షిల చిత్రాలు కంప్యూటర్

త్రిష లబోదిబో

జిమ్మిక్స్ అయినా రానున్న రోజుల్లో నిజమైనవే వచ్చినా ఆశ్చర్య పోవాల్సిన పనిలేదు. సినీతారలకు, నిర్మాతలు హోటళ్లలో బస ఏర్పాటు చేయడం ఆనవాయితీ. అక్కడ బెడ్ రూముల్లో, బాత్‌రూముల్లో వీడియో కెమెరాలు అమర్చడం ఎవరికైనా ఏమంత కష్టం? సినీ తారల ప్రైవేటు జీవితాన్ని

తరువ 11వ పేజీలో

తల్లి పాత్రలోనూ శృంగారమే

హిందీ చిత్రం హవస్, తెలుగు చిత్రం శత్రువులో తన ఒంపుసొంపులన్నీ ప్రదర్శించి హాట్‌హాట్‌గా కనపడ్డ మేఘనా నాయుడు తల్లి పాత్రలో దర్శనమివ్వబోతోంది. మేహల్ కుమార్ రూపొందించే 'ఇష్క్ దీవానా' సినిమాలో ఆమె ఒక బిడ్డకు తల్లిగా కన్పించబోతుంది. దీంతో మేఘనా వార్తల్లోని వ్యక్తయ్యింది. ఈ విషయమై మాట్లాడుతూ నా వయసు హీరోయిన్లు చేయడానికి ఇష్టపడని పాత్రను నేను చేస్తున్నందుకు నాకేమీ బాధగా లేదు. ఎందుకంటే ఆ పాత్రలో అంత డెప్త్ వుంది. తల్లి పాత్ర వేస్తున్నంత మాత్రాన మేఘన సీట్‌గా కన్పించదని అనుకోవాల్సిన అవసరం లేదు. ప్రేమించే భర్త, ఓ బిడ్డ వున్నప్పటికీ జీవితంలోని రొటీన్‌కు విసుగెత్తిన ఆమె తన ప్రియుడితో కలిసి లేచిపోయి అతణ్ణి పెళ్లి చేసుకొంటుంది.

మేఘన స్పెషాలిటీ

కొంత కాలమయ్యాక తన తొలి వివాహ బంధమే ఆనందకరమైనదనే వాస్తవాన్ని గుర్తిస్తుంది. ఈ సినిమాలో మేఘన రెండో భర్తగా షావర్ అలీ నటిస్తున్నాడు. ఈ ఇద్దరి మధ్యా వాడివేడి సన్నివేశాలకు కొదవుండదు. తల్లిగా నటిస్తున్నా, మేఘన శృంగారం ఒలికించక తప్పడం లేదు.

మరో శృంగార తార

బాలీవుడ్ సెక్సీ భామలు బిపాసబసు, సమీరారెడ్డి, మల్లికాషెరావత్, నిగార్‌ఖాన్, రాఖీసావంత్‌ల సరసన మరో మెరుపుతీగ జెలీనా వచ్చి చేరింది. 'పాప్ కార్న్ ఖావో మస్త్ హో జావో' చిత్రంతో తెరంగేట్రం చేసిన జెలీనా తొలిచిత్రంతోనే కుర్రకారు హృదయాల్ని దోచేసింది. ఇంతకు ముందు ఒక

తరువ 11వ పేజీలో

ఉత్తరక్రియలు...



మా ఇంటి దైవం **శ్రీ దొడ్ల వెంకురెడ్డి గారు**

24.12.2004 తేది శుక్రవారం ఉదయం 6.35 ని॥లకు స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

పెద్దకర్మ

తేది **5.1.2005** బుధవారం నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం, లేబూరు గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును.

భార్య: **దొడ్ల జయలక్ష్మమ్మ**

కుమారులు: **దొడ్ల రామకృష్ణారెడ్డి, దొడ్ల సురేంద్రరెడ్డి, దొడ్ల నరేంద్రరెడ్డి, దొడ్ల చంద్రశేఖరరెడ్డి**

మరియు కోడళ్లు, కుమార్తెలు, అల్లుళ్ళు, మనుమలు, మనుమరాళ్లు.

సమయాభావం వలన ... బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పత్రికాముఖంగా తెలియజేయదమైనది.

వారఫలాలు

తే॥1-1-2005 నుంచి 7-1-2005వరకు మేషంలో రాహువు; తులలో కేతువు; కన్యలో గురువు; కుంభ, మకరంలో శని; వృశ్చికంలో బుధుడు; 05-01-05 నుంచి ధనుస్సులో శుక్రుడు; 04-01-05 నుంచి ధనుస్సులో కుజుడు; ధనుస్సులో రవి; నింతా, కన్య, తుల, వృశ్చిక రాశులలో చంద్రుడు సంచరిస్తాడు.

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పాదం)

ఆర్థికంగా రాబడికి మించిన ఖర్చులుంటాయి. అయితే ప్రయోజనకరంగా ఖర్చులుంతరం వల్ల సంతృప్తిగా గడుపుతారు. స్థిరచరాస్తుల విషయాలలో ఎటూ తేల్చుకోలేని పరిస్థితి వుంటుంది. నూతన కార్యాచరణ ప్రయత్నాలలో ఆటంకాలుంటాయి. ఉపాధి రంగాన్వేషణలోని వారు అనవసర వ్యయ ప్రయాసలకు లోనవుతారు. వ్యక్తిగత, ముఖ్యమైన కార్యాచరణ ప్రణాళికలు గోప్యంగా వుంచాలి. తొందరపాటుతనం తగ్గించుకొని, ముఖ్యులను మార్గదర్శకులుగా ఎంచుకోవడం అవసరం.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2పాదాలు)

ఆర్థిక లావాదేవీలలో ప్రతిష్టంభన కొనసాగుతుంది. భాగస్వామిక ఒప్పందాలు, లావాదేవీలలో ఆచితూచి వ్యవహరించడం అవసరం. ఇతరులను అతిగా నమ్మడం వల్ల సమస్యలుత్పన్నమవుతాయి. సన్నిపాతులు, శ్రేయోభిలాషుల సలహాలతో ముందడుగు వేస్తారు. ఆడంబర, విలాస వస్తువులకు ధన వ్యయం పట్ల జాగ్రత్త వహించాలి. విద్య, క్రీడా రంగాలలోని వారికి అధిక సమస్యలున్నా పురోభివృద్ధి వుంటుంది. కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయంగా ఆందోళన వుంటుంది.

మిథునం

(మృగశీర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

అకారణ నిందల వల్ల మానసిక ఆందోళన వుంటుంది. ఉన్నత స్థాయి వ్యక్తుల సహాయ, సహకారాలలో ప్రతిష్టంభన పట్ల నిరుత్సాహంతో గడుపవలసి వస్తుంది. కార్యాచరణ ప్రణాళికలను పట్టుదలతో నిర్వహిస్తే ఫలిస్తాయి. ఆర్థికంగా నిక్కచ్చిగా వ్యవహరించాల్సిన సమయం. విద్య, వ్యాపార రంగాలలోని వారికి సత్ఫలితాలుంటాయి. ఆరోగ్య విషయంగా ధన వ్యయం పట్ల నిరుత్సాహం వుంటుంది. ప్రభుత్వపరంగా రావాల్సిన బకాయిల విషయాలు ఫలింపవు. నవగ్రహ ప్రదక్షిణలు, శని స్తోత్ర పారాయణ వల్ల సత్ఫలితాలుంటాయి.

కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

ఆర్థిక ప్రణాళికలలో ప్రణాళికా బద్ధంగా వ్యవహరింపలేరు. ముఖ్యుల సలహా సంప్రదింపులు మీకు ఎంతో ఉపయోగ పడతాయి. క్రయవిక్రయాల విషయంలో ప్రతిష్టంభన వుంటుంది. కోర్టు పరమైన చిక్కులలో విజయం వైపు అడుగు వేస్తారు. స్థిరచరాస్తుల పంపక విషయాలలో ఏకాభిప్రాయ సాధన కొరవడుతుంది. విద్య, వ్యాపార రంగాలలోని వారికి విధి నిర్వహణలో ఆటంకాలుంటాయి. ఆరోగ్య విషయంగా ధన వ్యయం వుంటుంది. ఉపాధి రంగాన్వేషణలోని వారికి ఆశించిన సత్ఫలితాలు నిదానం.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

ముఖ్యమైన, జాప్యమైన ప్రణాళికలలో కొంత వరకు పురోభివృద్ధి సాధిస్తారు. నూతన కార్యాచరణ ప్రణాళికలలో సానుకూల ఫలితాలుంటాయి. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం వల్ల నిర్ణయాలను అమలు పరుస్తారు. విద్య, వ్యాపార రంగాలలోని వారికి ఆశించిన సత్ఫలితాలుంటాయి. ఆర్థిక వ్యవహారాలలో ఇతరుల వల్ల సమస్యలుత్పన్నమవుతాయి. వాహన క్రయ విక్రయాలు, స్థిరచరాస్తుల విషయాలలో సఫలీకృతులవుతారు.

కన్య

(ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

ఆర్థిక ప్రణాళికలలో రావాల్సిన ధనం పట్ల ఆందోళన వున్నా అవసరాల కందుతుంది. నూతన వ్యాపార సంబంధాలకు సత్ఫలితాలుంటాయి. ఉన్నత స్థాయి వ్యక్తుల నుంచి ఆహ్వానాల వల్ల సమస్యల పట్ల దృష్టి నిలుపుతారు. సమయానుకూలత, ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని, పట్టుదల అవసరమని గ్రహిస్తే చాలా వరకు సమస్యలు తీరుతాయి. విద్య, వ్యాపార క్రయవిక్రయాలలో ఒడిదుడుకులున్నా సానుకూల ఫలితాలలో సఫలీకృతులౌతారు. వాహన చోదకులకు జాగ్రత్త అవసరం.

పంచాంగం

జనవరి తిథులు
మార్గశిర బహుళ

1	శని	షష్టి తెజా5.52గం.ల వరకు
2	ఆది	సప్తమి తెజా6.12గం.ల వరకు
3	సోమ	అష్టమి తెజా6.10గం.ల వరకు
4	మంగళ	నవమి తెజా5.28గం.ల వరకు
5	బుధ	దశమి తెజా4.28గం.ల వరకు
6	గురు	ఏకాదశి తెజా3.41గం.ల వరకు
7	శుక్ర	ద్వాదశి రా1.06గం.ల వరకు

నేలనూతల శ్రీనివాస మూర్తి

తుల

(చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

ఆర్థిక, కుటుంబ వ్యవహారాలు రెండింటిపై ఒకేసారి దృష్టి కేంద్రీకరించాల్సిన పరిస్థితులుంటాయి. సమయానుకూలత వల్ల ఫలితాలలో జాప్యం వుంటుంది. ఇతరులకు సహాయం చేసే విషయాలకు దూరంగా మెలగడం వల్ల పరిస్థితులు సానుకూల పడతాయి. కుటుంబ భాగస్వామి, పెద్దల సలహాలు పాటించడం అవసరం. నూతన పరిచయాలు, దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవడం అవసరం. సాహిత్య కళా రంగంలోని వారికి ఆశించిన ఫలితాలు నిదానం. క్రయవిక్రయాలలో ప్రతిష్టంభన వుంటుంది.

వృశ్చికం

(విశాఖ4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

మీ పూర్వ కృషికి సత్ఫలితాలు పొందే సమయం. ఆర్థికంగా రుణ విముక్తులయ్యేందుకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇతరుల విషయాలకు, మధ్యవర్తిత్వాలకూ దూరంగా మెలగాలి. స్థిరచరాస్తుల విషయాలు, వాహన క్రయవిక్రయాలు, నూతన వ్యాపార ప్రణాళికలలో జాగ్రత్తగా ఆలోచించడం అవసరం. పారిశ్రామిక రంగంలోని వారికి ఊహించని విధంగా సమస్యలుత్పన్నమవుతాయి. విద్య, వ్యాపార రంగాలలోని వారికి ఆశించిన ఫలితాలుంటాయి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

పట్టుదల, పంతాలకు తావివ్వక ఓర్పుతో కార్యోన్ముఖులైతే సమస్యల పట్ల కొంత వరకు పట్టు సాధిస్తారు. శుభ కార్యాల్లో, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుకైన పాత్ర వహించడం వల్ల శ్రేయోభిలాషులతో ఆనందంగా గడుపుతారు. ఆర్థిక వ్యవహారాలు గోప్యంగా అమలు పరచాలి. ఉపాధి రంగాన్వేషణలోని వారికి అధిక ధన వ్యయం వున్నా ఫలితాలు సానుకూల పడతాయి. వాహన, స్థిరచరాస్తుల విక్రయాలను వాయిదా వేసుకోవడం అవసరం.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4పాదాలు, శ్రవణం, ధనిష్ఠ1,2పాదాలు)

కార్యాచరణ ప్రణాళికలలో ఆటంకాలేర్పరిచే వారి మధ్య మెలగాల్సి వుంటుంది. అధిక శ్రమ, పట్టుదలతో ఆర్థిక ప్రణాళికలలో రాణిస్తారు. వ్యాపార, భాగస్వామిక ఒడంబడికలు, చర్చలలో విద్యార్థులకు, పరిశోధనలకు శర్మ జీవితం ఆదర్శం.

హైదరాబాద్‌ప్రొఫెసర్ కె.నాగరాజారావు

బస్సులు తిరిగితే సంతోషం

నెల్లూరులోని ముఖ్య ప్రాంతాలైన రైల్వేస్టేషన్, రంగనాయకులపేట, సంతపేట, పాత పెద్దాస్పత్రి, మూలాపేట ప్రాంతాల్లో రూటు శాంక్షన్ వున్నా టౌన్ బస్సులు తిరగడం లేదు. గతంలో బలవంతం మీద రెండు, మూడు నెలలు తిరిగినా అది మూన్నాళ్ల ముచ్చటయ్యింది. ఈ మధ్య ఈ ప్రాంతాల్లో రోడ్లు బాగా వేశారు. అధికారులు, బస్సులు మళ్లీ తిప్పుతానంటున్నారు. ఈసారి ఇది మూన్నాళ్ల ముచ్చట కాకుండా చూడాలి.

ఒంగోలు నిహెచ్ హనుమంతరావు

వైద్యరంగానికి కానుకగా సమర్పించుండాల్సింది

యువకుడు వెంకటేష్, ఏ కారణం వల్లయినప్పటికీ అంతిమ కోరిక - తన అవయవ సమర్పణ తీరకుండానే చనిపోవడం అత్యంత విచారకరం. ఐతే ఆయన శరీరాన్ని వైద్య రంగానికి సమర్పించుండాల్సింది. దీనికోసం ప్రయత్నించి వుంటే సాధ్యపడుండేది. కానీ ఆయన శరీరానికి మామూలుగా అంత్యక్రియలు జరగడం ఇంకా విచారాన్ని కల్గిస్తున్నది. అవయవాలు ఇవ్వాలని అవితంగా ఆరాటపడ్డ ఆ తనయుడు, తల్లీ ఈ విషయంలో ఏమాలోచించారో తెలీదు.

నెల్లూరు టి.న...

జనవాణి

3వ పేజీ కొరవ

పంచె కట్టుకొనే ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, తెలుగు భాషపై శ్రద్ధ చూపించడం లేదు. అసెంబ్లీలో స్పీకర్ ఇంగ్లీషు తప్ప తెలుగును పొరపాటున కూడా మాట్లాడరు. ఇప్పటికీ జీవోలు ఇంగ్లీషులోనే వస్తున్నాయి. అధికారిక సమస్త సమాచారంపై ఇంగ్లీషులోనే ఉత్తర, ప్రత్యుత్తరాలు జరుపుతున్నారు. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకొని తెలుగు భాష ప్రాభవానికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికలు రచించాలి.

చెన్నై ఎన్.రామ్మోహన్‌రెడ్డి

ప్రకృతి విలయతాండవం

ప్రకృతిని జయించానని విర్రవీగుతుండిన మానవుడికి 26తేది సంభవించిన 'సునామి' ఉప్పెన ఒక హెచ్చరిక వంటిది. ఈ సముద్ర భూకంపం దెబ్బకు ఇండోనేషియా, శ్రీలంక, మాల్దీవులతో పాటు భారతదేశం విల విలలాడిపోతోంది. వేలాది మంది అకువులు బాశారు. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. దహన సంస్కారాలకు కూడా కొన్ని చోట్ల దిక్కులేకుండా పోయింది. శవాలను తీసుకెళ్లడానికి వాహనాలు, పత్రికల్లో వార్తలు రాయడానికి రుండి బరువెక్కుతుంది. భారతదేశం ఈ ఉత్పాతంతోనైనా మేలుకోవాలి. సునామిలను కనుగొనేందుకు అవసరమైన సాంకేతిక పరికరాలు సమకూర్చుకోవాలి. ఈ సంఘటన తర్వాతనైనా మానవుల్లో దైవ చింతన పెరిగితే బాగుంటుంది.

నెల్లూరు వాస్తు రామచంద్ర

బాలాజీనగర్‌లో చిల్లర దొంగతనాలు

కార్పొరేషన్ అయ్యింది మొదలు నెల్లూరు బాలాజీనగర్‌లో వీధిలైట్లు వెలగడం లేదు. పండుగ నెల, ఆదివారాల్లో అర్ధరాత్రి 12 గంటల వరకు ముగ్గులు వేస్తుంటారు. ఇది గమనించి దొంగలు ఇళ్లలో దూరి చేతికందిన వస్తువులు ఎత్తుకెళ్తున్నారు. దీనికి కారణం వీధుల్లో చిమ్మచీకటి. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించమనవి.

నెల్లూరు ఎస్‌వివిఎస్ సత్యస్వరూప్

నెల్లూరు థర్మల్ స్టేషన్ మూయొద్దు!

నెల్లూరు థర్మల్ స్టేషన్‌ను మూసివేయడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేయడం దారుణం. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించడానికి తెలుగుదేశం పార్టీకి తొమ్మిదేళ్లు పడితే కాంగ్రెస్ వాళ్లకు తొమ్మిది నెలలు సరిపోయేటట్లుంది. ఒక పథకం ప్రకారం భారీ కుంభకోణాలకు కాంగ్రెస్ నేతలు సూత్రధారులవుతున్నారు. నెల్లూరులోని పేపర్ మిల్లు, స్పిన్నింగ్ మిల్లు మూతపడ్డాయి. చక్కెర కర్మాగారం సంక్షోభంలో వుంది. థర్మల్‌స్టేషన్ వల్ల నెల్లూరులో లోటులేజి సమస్య లేకుండా వుంది. ఇక్కడ లోటుపాట్లను సరిదిద్దితే బాగుంటుంది. మూసేస్తే కాంగ్రెస్ పార్టీయే గబ్బు పడుతుంది. ఈ పాపం జిల్లా ఎమ్మెల్యేలందరికీ సమంగా పంచక తప్పదు.

నెల్లూరు టివి నారాయణ

వినయానికి మరోపేరు సీతారామశర్మ

సరస్వతీ పుత్రులుగా కీ.శే. నెమ్మాని హనుమత్ సీతారామశర్మ గారిని మేము భావించేవాళ్లం. అందమైన చిరునవ్వు, వినయ విధేయతలతో కూడిన వ్యక్తిత్వం, ఎంతో గౌరవంతో అభిమానంతో అందరినీ పలకరించే వ్యక్తిత్వం ఆయనది. వెంకటేశ్వర విశ్వ విద్యాలయం వారు శర్మ గారి పేరుతో ఉపన్యాసాలు ఏర్పాటు చేసి, విద్య వినయ సంపన్నులైన మేధావి డాక్టర్ నెమ్మాని హనుమత్ సీతారామశర్మ గారిని మననం చేసుకోవాలి.

50 ఏళ్లు ట్ర...
3వ పేజీ కొరవ

యెన్నికై వచ్చినారు. 4గురు ఆనాడు యెన్నిక కావలె. అభ్యర్థులుగా రేబాల దశయ్య, విశ్వనాధరావు, ముంగమూ... రావు, స్వయం పాకుల ... గారల పేర్లు ప్రతి పాదించ... కోవూరు పాత కమ్యూనిస్టు శాసన స... కొత్తగా నిలుస్తున్న వయ్యూరైన బస్వా శంకరయ్య గారు, బెజవాడ కేసోటాగారి పాళెపు దశరథరామిరెడ్డి గారల పేర్లు సూచించారు.

జమీన్‌రైతు
వెంకటరమణ విలాస్ మిద్దెపై, ఏ... నెల్లూరు. ఫోన్: 232354
చందా
సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ.850లు
చందా ఎం.ఓ/డిడి ద్వారా మాత్రమే పంపండి చెక్కులు స్వీకరించబడవు

...త్రోసెగ

4వ పేజీ కొరవ

...ప్రవహించి 30 కిలోమీటర్ల దూరం ... [illegible] ... పోలీసు అధికారులు ... [illegible] ... నాల సబ్బంది ... మీదకు చేరుకొని ... ఆపుతూ వసూళ్లకు దిగుతున్నారు.

భయం; వదిలి వెళ్లి ఎక్కడికి వెళ్లాలో తెలియదు. అట్లా వదిలేసి దూర గ్రామాలకు వెళ్లిన వారి ఇళ్లు దోపిడీకి గురైనాయి. ఒక జీవితకాలం కష్టపడి సంపాదించుకున్న బొచ్చె గిన్నెలు దొంగలెత్తుక పోయారు. ఇళ్లు వదిలేసి వచ్చిన వారికి తిండి, బస చూపించడం అధికారుల వల్ల కాలేదు. నిలువ నీడలేని అనాథలుగా అన్నానికి ముఖం వాచిన అభాగ్యులుగా వారు పడిన బాధ చూస్తుంటే కడుపు తరుక్కు పోయింది. ఎన్నో తుఫానులు, వరదలు చూశాము కానీ - ఈ సునామీ బాధ, భయం మాత్రం పగ వాడికి కూడా వద్దు అన్పించింది.

కలెక్టర్ ప్రాణం తోడేశారు!

మన కలెక్టర్ రాజశేఖర్ గారికి సముద్ర వైపరీత్యాల గురించి సరైన అవగాహన లేదు. ఎప్పుడూ తుఫానుల వంటి ప్రమాదాలను ఎదుర్కొన్న అనుభవం వున్నట్లు లేదాయనకు. దానితో తొలి రోజు మైపాడు మత్స్యకారులు సముద్రం పొంగి ఊరి మీదకు వచ్చేస్తుందని ఫోన్ చేసి ఆందోళన చెందితే - సముద్రం ఏమిటి, ఇళ్ల మీదకు వచ్చేది ఏమిటి అని తేలికగా తీసుకున్నారాయన. అయినా అదేదో చూద్దాం అని మైపాడు వెళ్లారు. అప్పటికే అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా వుండింది. సముద్రంలో వేటకు వెళ్లిన వారి దుర్గతి ఏంటో అర్థం కాక అల్లాడి పోతున్నారు జనం. కానీ అప్పటికి కలెక్టర్ గారికి పరిస్థితి తీవ్రత అర్థమైనట్లు లేదు. హెలికాప్టర్ ఏది అని అడిగిన మత్స్యకారులతో వాదనకు దిగారాయన. మేమేమిచేయాలో, ఎప్పుడు చేయాలో మాకు తెలుసు అన్నా [illegible] లేదు. సహజ అలవాటుతో గుడ్లెర్ర చేసి భయపెట్టి చూశాడట. దానితో వారు రెచ్చిపోయారు. దాదాపు కొట్టినంత పని చేశారు. సమయానికి ఒక పోలీసు అధికారి అక్కడుండబట్టి కలెక్టరును క్షేమంగా తీసుక రాగలిగారు. లేకుంటే మూర్ఖత్వానికి పేరు పడిన మత్స్యకారులు ఆయన్ను ఇబ్బంది పెట్టి వుండేవారు.

అన్నమో రామచంద్రా అని అలమటించిన జనం!

ఈ అదురు దెబ్బతో కాబోలు, కలెక్టర్ గారు సహాయ కార్యక్రమాల విషయంలో ఆశించినంత, అవసరమైనంత వేగంతో పని చేయలేక పోయారు. సాధారణ తుఫానులతో పోలిస్తే ఇది పెద్ద విషయం కాదు. ఇల్లు వదలి వచ్చిన వారికి అన్నం పెట్టి, తాత్కాలిక ఆశ్రయం కల్పించి వుంటే సరిపోయేది. కానీ జిల్లా అధికార యంత్రాంగం ఆ చిన్నపాటి కృషిలో కూడా చాలా నిదానించింది. కొన్ని గ్రామాలలో జనం ఆకలికి అల్లాడి పోయారు; స్థానిక రైతుల దయా దాక్షిణ్యాల మీద ఆధారపడి కడుపు నింపుకోవలసి వచ్చింది.

ప్రాణ నష్టం పెద్దగా లేకపోయినా మత్స్యకారుల జీవన నష్టం మాత్రం చెప్పుకోదగ్గ రీతిలోనే వుంది - జిల్లాలో. పడవలు దెబ్బతినడమే కాదు; వలలు చిరిగి పోయాయి. కొన్ని వందల వలలు చెట్లు, పుట్టలకు తగులుకుని, పనికి రాకుండా పోయాయి. అవి లేకుంటే వారు వేటకు వెళ్లలేరు; వేట లేకుంటే బువ్వ వుండదు.

సునామీ

మొదటి పేజీ కొరవ

నన్నట్లు వెళ్లి పోతున్నారు జనం. ఎంత పెద్ద తుఫాను వచ్చినా భయ[illegible]కుండా; సురక్షిత ప్రాంతాలకు తర[illegible] రమ్మని అధికారులు ఎంత నచ్చ[illegible]నా వినకుండా సముద్ర తీరంలోనే [illegible]డడానికి ఇష్టపడే మత్స్యకారులు [illegible]ం సముద్రానికి దూరంగా పారి[illegible]న్నారు. నాన్నా పులి సామెతగా [illegible] సునామీ వచ్చేస్తుంది అన్న ప్రచా[illegible] వారిని వణికింప చేస్తున్నది. ని[illegible] (30తేది)



సునామి ఉప్పెన తాకి[illegible]కి గుడిసె కూలి నెత్తినోరు బాదుకొంటున్న కోడూరు వాసి.

కేంద్ర ప్రభుత్వం ఏడుద[illegible] చేసిన హెచ్చ[illegible]కతో పరిస్థితి మ[illegible]ంత దిగజారి [illegible] మరొకసారి [illegible] వచ్చే అవకాశం [illegible]డాలని హెచ్చ[illegible] వేల సంఖ్యలో [illegible] పోయారు. వారి [illegible] వుంటే సము[illegible] ప్రాణం తీస్తాడని

సంతో[illegible] సినిమాలో [illegible] స్తానన్నా[illegible]



మైపాడు బీచ్ వద్ద కోసుకొట్టిన సముద్రాన్ని వింతగా చూస్తున్న జనం

రుకు రావడానికి రిజర్వేషన్ కూడా చేయించుకొన్నారు. ఈ నెల 26తేది ఉదయాన్నే శైలజ నిద్రలేచి పూజ చేసి ఇద్దరు పిల్లలకు పాలు త్రాగించి, నిద్ర పోతున్న భర్తను లేపి టీ ఇచ్చింది. అంతలో సముద్రం నుంచి పెద్ద శబ్దం విన్పించిందట. హడావుడిగా గోపాలకృష్ణ ఒక చేతితో జాస్మిన్ చంద్రను, తల్లి రంగనాయకమ్మను పట్టుకొన్నాడు. శైలజ మాత్రం ఆరు నెలల సాయిశరణ్యను భుజాన వేసుకొని బయటకు రావడానికి ప్రయత్నించారు. అంతే రాక్షస కెరటాలు వారిని వేరు చేశాయి. కళ్ల ముందు బిడ్డలు నీళ్లలో కొట్టుకొని పోయారు. గోపాలకృష్ణ, శైలజలు వేరై పోయారు. ఎటు చూసినా శవాలు, తినడానికి తిండి, త్రాగడానికి నీరు లేదు. అధికారులు హెలికాప్టర్‌తో ఏరియల్ సర్వే చేస్తున్నప్పుడు వేర్వేరు ప్రాంతాలలో ప్రాణాలతో వుండిన ఈ దంపతుల్ని విమానం ద్వారా చెన్నైలోని ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో మళ్లీ ఒకటైన గోపాలకృష్ణ, శైలజలు మంగళవారం నెల్లూరుకు చేరారు. ఈ దంపతు లిద్దరూ ఇప్పటికీ సునామి షాక్ నుంచి కోలుకోలేదు.

తల్లిపాత్ర

9వ పేజీ కొరవ

ఫ్యాషన్ మ్యాగజైన్ మోడల్‌గా పనిచేసిన జెలీనా ప్రస్తుతం డినోమోరియోతో సన్నిహితంగా వుంటూ వార్తల్లోకి ఎక్కింది. ఎక్స్‌పోజింగ్‌తో ఓవర్‌నైట్‌లో నెంబర్‌వన్ హీరోయిన్‌గా ఎదిగేందుకు జెలీనా కృషి చేస్తోంది.

నగ్నసుందరి

9వ పేజీ కొరవ

వీడియో తీసి, అశ్లీల చిత్రాల వెబ్‌సైట్లకు అమ్మితే కావలసినంత డబ్బు. ఇలాంటప్పుడు సినీతారలకు ప్రైవసీ అనేదే కరవవుతుంది. ఎక్కడకు వెళ్లినా భయం నీడలో వాళ్లు కాలం గడపాల్సి రావచ్చు. ఇది అర్థంలేని ఊహకాదు. సైబర్ నేరాల చట్టాన్ని పటిష్టం చేసి, అడ్డుకుంటే తప్ప ఇటువంటి హేయమైన దురాగతాలకు అంతం వుండదు. లేకపోతే నిన్న జ్యోతిక, నేడు త్రిష రేపు మరొకరు బాధితులుగా మారక తప్పదంది.

బోగస్ కార్డులు

4వ పేజీ కొరవ

యేడాది వర్షాలు సక్రమంగా కురవడంతో వ్యాపారాలు జరుగుతాయని అప్పులు చేసి అన్ని రకాల సరుకులు తెచ్చుకొన్నామని, జనవరి 1తేది, పెద్ద పండుగలకు వ్యాపారాలుంటాయని, ఇటువంటి సీజన్‌లో నగర విధ్వంసం చేసి వ్యాపారులను ఆత్మహత్యల పాలు కాకుండా కాపాడాలన్నారు. పండుగల తర్వాత ఈ విస్తరణ చేపడితే బాగుంటుందని కోరారు.

అండమాన్

4వ పేజీ కొరవ

క్వార్టర్సులోనే నివాసం వుంటుండేవారు. ఈ కుటుంబం ఈనెల 28తేది నెల్లూ

శృంగారం


9వ పేజీ కొరవ

గుతున్నారు. నేను సినిమాలు మానేసి డ్యాన్సర్‌గా ఇప్పుడు పేరు తెచ్చుకోలేను. ఎందుకంటే నాకిప్పుడు వయసు లేదు. ఫిజిక్ లేదు. ఒకప్పుడు పెళ్లి చేసుకోకుండా పద్మా సుబ్రహ్మణ్యంలా గొప్ప డ్యాన్సర్‌గా పేరు తెచ్చుకోవాలని వుండేది. ఇప్పుడు మరో జన్మ ఎత్తితేగాని అది సాధ్యం కాదంది.

ఎడబాటు

9వ పేజీ కొరవ

మొదలెట్టాక ఆ ఛాన్స్ వదలుకోలేక పోయాడు. తానే చేస్తానన్నారు. రొమాంటిక్ సాంగ్స్ అన్నీ కష్టపడిచేశాడు. నేను కారులో వెళ్తుంటే మంచి మెలోడియస్ రొమాంటిక్ సాంగ్స్ వింటాను. అదే ఫ్రెండ్స్‌తో కూర్చుంటే మంచి ఊపులో వున్న పాటలుండాలి. మాస్ సినిమా క్లీన్ ఎంటర్‌టైనర్. నా సినిమాల్లో వల్గారిటీ వుండదు. ఫ్యామిలీ అంతా హాయిగా కూర్చొని చూడొచ్చన్నారు.



ఉత్తరక్రియలు...

మా తండ్రి

కలిమిలి శ్రీహరి నాయుడు గారు

(Retd. Tahasildar)

23-12-2004 తేది గురువారం స్వర్గస్థులైనారు.

ఉత్తరక్రియలు

5-1-2005తేది బుధవారం - శిలాప్రతిష్ట

6-1-2005తేది గురువారం - బ్రాహ్మణ బియ్యాలు, ఎత్తురేవు

నెల్లూరు, దర్గామిట్ట, రెవెన్యూ కాలనీ, డోర్ నెం. 27/102లోని మా స్వగృహమునందు జరుగును. కావున తెలియజేయడమైనది.

కుమారుడు

కలిమిలి వెంకట శివప్రసాద్

సణుగుడు

2వ పేజీ తరువాయి

వచ్చేటట్లు చెట్టు ఎక్కి ఫోటోలు తీస్తున్నారు. పొరపాటున వారిలో ఎవరైనా కాలు జారి పడి వుంటే లేదా ఒక చెట్టు కొమ్మ విరిగి వుంటే ఎంత ప్రమాదం జరిగేది? ఎంత అలజడి రేగేది? అంతటి ఉదాసీనత్వాన్ని రాజశేఖరరెడ్డి గారు తప్ప మరే ముఖ్యమంత్రి సహించి వుండేవారు కాదనడం నిజం. ఆయన వెనుక పట్టుమని పది కార్లు కూడా లేవు. నిరాడంబరంగా, అధికార దర్పం ప్రదర్శించకుండా ప్రజలలోకి రావాలంటే ఎంతో మానసిక వైశాల్యం కావాలి. ఆయన హైదరాబాద్‌లో కూడా అంతే. చంద్రబాబు హయాంలో ముఖ్యమంత్రి వెళ్లే దారిలో వాహనాలు పడే బాధలు అన్నీ ఇన్నీ కావు. అరగంటకు పైగా నాలుగు వైపుల నిలిపి వేసేవారు. ఇప్పుడా సమస్యే లేదు. మామూలు ట్రాఫిక్‌లో, అతి మామూలుగా వెళ్లిపోతున్నారాయన. ఈ మార్పు సిటీ వాసులందరి ప్రశంసలు అందుకుంటున్నది.

ముఖ్యమంత్రి నిరాడంబరంగా వుండడం మెచ్చుకోదగిన విషయమే కానీ; ఆయన అడగడం లేదని చెప్పి అధికారులు ఏర్పాట్ల విషయంలో, బందోబస్తు విషయంలో అంత ఉదాసీనంగా వుండిపోవడం మాత్రం ఆ పదవి హోదాకు భంగకరమే కాక, భద్రత దృష్ట్యా కూడా ప్రమాదం అన్న సంగతి మర్చిపోకూడదు.

***

నెల్లూరు మునిసిపల్ కమిషనర్ గారి గురించి కథలు కథలుగా వినబడుతుంది. నెల్లూరులో ఈ పోస్టింగ్ కోసం మంత్రికి రెండు లక్షలు, సంబంధిత ఉన్నతాధికారికి మరొక రెండు లక్షలు లంచం ఇచ్చి మరీ బదలీ ఉత్తర్వులు పైస్ చేయించుకున్నారట ఆయన. అంత సొమ్ము పెట్టుబడి పెట్టినప్పుడు, రాబడి గురించి కూడా ఆలోచించాలి కదా? అక్కడే వస్తుంది చిక్కు. సాధారణంగా కమిషనర్లు కాంట్రాక్టర్ల బిల్లుల్లో కమీషన్ దండుకుని సరిపెట్టుకుంటారు. అదే ఏటా పాతిక లక్షల వరకు వుంటుంది. కానీ ఇప్పటి కమిషనర్ గారు తనకు అన్ని విభాగాల నుంచీ నెల మామూళ్లు ఇచ్చి తీరాల్సిందేనని పట్టుబడుతున్నారట. ఎంత వరకు నిజమో కానీ ఒక విచిత్రమైన కథ వినిపిస్తుంది నాకు. జనన మరణ సర్టిఫికేటు, సాల్వెన్సీ సర్టిఫికేట్ల వంటి చిన్న చిన్న పనుల కోసం వచ్చే వారు కమిషనర్ దఫేదారుకు ఎంతో కొంత ముట్టచెప్పడం అనవాయితీ. లేకుంటే ఆయన గారు బిజీగా వున్నారనో, మీటింగ్‌లో వున్నారనో చెప్పి గంటల తరబడి నిలబడవలసిన పరిస్థితి తెస్తారు. కమిషనర్ గారు ఆ దఫేదారును పిలిచి వచ్చిన వారు ఎంత ఇచ్చారు అని అడుగుతున్నారట. రెండు వందలు ఇచ్చారని చెప్తే అందులో సగం ఒక వంద ఇక్కడ పెట్టిపో అంటున్నారట. ఆయన గారి అవినీతి దాహం ఎంత తీవ్రంగా వుందో దీన్నిబట్టి తెలుసుకోవచ్చు.

ఒక ప్రక్క స్పెషల్ [illegible] కలెక్టర్‌గారు కొరడా ఝుళి[illegible] [illegible]లంగాలు తాగితే తాట [illegible] హెచ్చరిస్తున్నారు. మరొక [illegible] కమిషనర్ గారు మాత్రం నెల [illegible] ఇవ్వకుంటే భరతం పడతా[illegible] స్తున్నారు. మధ్యలో నలిగి [illegible] ఉద్యోగులు; డిపార్ట్మెంటు [illegible]

అవినీతి అనేది ఒక పరి[illegible] ఉంటే అందరి ఆమోదయో[illegible] ఉంది. అది దాటితే గబ్బు [illegible]దు; గలాభా రేగుతుంది. [illegible] గారు కొంచెం పెళ్ల దగ్గర [illegible] ప్రవర్తించడం మంచిదేమో.

మా పేషంట్లకు, శ్రేయోభిలాషులకు

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

MYTHRI DENTAL CLINIC

మా ప్రత్యేకతలు: ❖ పిప్పి పళ్లకు మరియు చిగురు వ్యాధికి వాటి లక్షణాలను బట్టి, వాటి తీవ్రతను బట్టి చికిత్స. ❖ విరిగిన పళ్లను తిరిగి యథాస్థితికి తెచ్చుటకు అత్యాధునిక చికిత్స ❖ ఎత్తు పళ్లు, వంకర పళ్లను క్రమముగా చేయు చికిత్స ❖ పళ్లు ఊడిపోయిన వారికి కృత్రిమ దంతాలు అమర్చుట.

ప్రతి నెలలో ఒకరోజు బెంగుళూరుకు చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ డెంటల్ సర్జన్ డా॥ టి. అశోక్ MDS (Ortho) గారితో అపాయింట్‌మెంట్ సౌకర్యం కలదు.

డా॥ ఎ. నరేంద్రనాథ్ BDS, డెంటల్ సర్జన్ | డా॥ శ్రీమతి ఎ. సునిత BDS, డెంటల్ సర్జన్

మైత్రి డెంటల్ క్లినిక్

ఫస్ట్‌ఫ్లోర్, జి.ఆర్.ఆర్. కాంప్లెక్స్, వెంకటరమణ థియేటర్ ఎదురుగా దర్గామిట్ట, నెల్లూరు. ఫోన్: 2341840, 98487 96950

Good start...Better thinking...Best place to sa[illegible]

I am Confident

KORA.EDU

READ LESS.LEARN MORE

WWW.KORAEDU.COM

24 / 2 / 515 Saraswathi nagar [illegible]

నూతన సంవత్సర శుభాకాంక్షలు

రియల్ ఎస్టేట్ మరియు కన్‌స్ట్రక్షన్ రంగంలో సింహపురి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నమ్మకమైన సంస్థగా అందరి ఆదరాభిమానాలను చూరగొన్న సంస్థ.

ప్రజలందరూ సంతోషకరమైన జీవితాన్ని గడపాలని ప్రతి ఒక్కరూ స్వంత ఇంటి వారు కావాలని కోరుకుంటూ... మీ



వంగపాటి నాగేశ్వ[illegible]

SL

ప్రమోటర్స్ & బిల్డర్స్

శ్రీ లక్ష్మి శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్



మొదటి అంతస్తు, హోటల్ అభిరామ్, ఆచారివీధి, నెల్లూరు. ఫోన్ - 5526777, సెల్: 98490 5[illegible]